తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
గురువారం
15 అక్టోబర్ 2026

# తెలంగాణ రాబిన్‌హుడ్ పండుగ సాయన్న..

- తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన ప్రజావీరుడు పండుగ సాయన్న
- తెలంగాణ చరిత్రలో నిరంకుశ నిజాం పాలనకు, వ్యతిరేక పోరాటం
- భూస్వాముల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన మహా యోధుడు



**నవాబుపేట (జనంసాక్షి):** అక్టోబర్ 14 పండుగ సాయన్న దాదాపు 19వ శతాబ్దం ఉత్తరార్థంలో (సుమారు 1840 – 1900 మధ్య కాలంలో) జీవించారు.

తల్లిదండ్రులు: ఈయన తల్లి సాయమ్మ,తండ్రిఅనంతయ్య.

సొంతూరు: ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా, నవాబ్‌పేట మండలం పరిధిలోని మెరుగోనిపల్లె గ్రామం.

**కుటుంబ నేపథ్యం:** సాయన్నది ఒక నిరుపేద 'తేనుగ' తెలుగు (తోటపనులు చేసుకునే) కుటుంబం. తీవ్రమైన పేదరికం కారణంగా ఆయనకు చదువుకునే అవకాశం దక్కలేదు. అయితే, చిన్నతనం నుంచే ఆయన దేహదారుఢ్యంపై దృష్టి పెట్టారు. నాటి సంప్రదాయ కుస్తీ కేంద్రమైన 'సామిగరిడి'లో శిక్షణ పొందారు. 40. కిలోల బరువున్న ఇనుప గుండును అవలీలగా ఒక్క చేత్తో ఎత్తడం, ఎద్దుల బండిని సైతం అలవోకగా విసిరేయగల బలశాలిగా ఆయన పేరుగాంచారు. పండుగ రోజున జన్మించడం వల్ల ఆయనకు పండుగ సాయన్న అని పేరు పెట్టారు.

**విప్లవ బాట పట్టడానికి ప్రధాన కారణాలు...**

ఆ రోజుల్లో నిజాం నవాబుల ప్రత్యక్ష పాలనలో గ్రామాల్లో దొరలు దేశ్‌ముఖ్‌లు, పటేల్–పట్వారీలు చేసే అరాచకాలకు అంతులేకుండా ఉండేది. బడుగు, బలహీన వర్గాల ప్రజలను వెట్టిచాకిరీ చేయించుకుంటూ, వారి మాన ప్రాణాలతో చెలగాటమాడేవారు. సాయన్న జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలు ఆయనను తిరుగుబాటు దారుడిగా మార్చాయి:

సాయన్న కుటుంబానికి సంబంధించిన భూములను స్థానిక భూస్వాములు అక్రమంగా ఆక్రమించుకున్నారు.

అంతేకాకుండా, ఎలాంటి అనుమతి లేకుండా తమ పొలంలో బావి తవ్వుకున్నారనే కక్షతో సాయన్న తండ్రిని ఒక స్థంభానికి కట్టేసి దారుణంగా కొట్టారు.

పేదల పంటలను దొరలు బలవంతంగా జప్తు చేయడం, ఇళ్లపై బడ్డ ప్రైవేట్ దౌర్జన్యాలను చూసి సాయన్న రగిలిపోయారు. ఈ అవమానాలు, అన్యాయాలను ఎదిరించేందుకు ఆయన తన స్నేహితులతో కలిసి ఒక సాయుధ దళాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

**నైజాం నవాబులు - భూస్వాములతో పోరాటం...**

ధనికులను దోచి పేదలకు పెట్టడం: సాయన్న కేవలం దొంగతనాలు చేయలేదు; గ్రామాలపై ఆధిపత్యం చెలాయిస్తూ పేదలను పీడిస్తున్న రాజాకరుల భూస్వాములు, దేశ్‌ముఖ్‌ల ధాన్యాగారాలను పగులగొట్టి, అందులోని ధాన్యాన్ని పేద ప్రజలకు, ఆకలితో అలమటిస్తున్న వారికి పంచేవాడు.



నిజాం నిరంకుశ ప్రభుత్వాన్ని, అధికారులను లెక్కచేయకుండా వారిని ప్రశ్నించడమే కాక, ప్రజల కోసం సొంతంగా న్యాయం చేసే ఒక సమాంతర వ్యవస్థను నడిపించారు.

**గెరిల్లా పోరాటం:** నిజాం పోలీసులు, రజాకార్లు, స్థానిక దొరలు ఎంత ప్రయత్నించినా సాయన్నను పట్టుకోలేక పోయారు. ఈయన ఈత చెట్ల మధ్య, పొదల చాటున అడవుల్లో గెరిల్లా యుద్ధ తంత్రాలతో పోలీసులకు చుక్కలు చూపించారు. తాటి ఆకుల చాటున తన మీసాలు, జుత్తు కనిపించకుండా మారువేషాలు వేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండేవాడు.

**అంతం - వీరమరణం...**

సరాసరిన సాయన్నను ఎదుర్కొలేకపోయిన ఆధిపత్య వర్గాలు, నిజాం పాలకులు (మహబూబ్‌నగర్ ఎస్పీ జంగు జలాల్ ఖాన్ ఆధ్వర్యంలో) కుట్ర పన్నారు. సాయన్న దళంలోని కొంతమందిని లంచాలు లేదా బెదిరింపులతో తమ వైపునకు తిప్పుకొని ద్రోహం చేయించారు.

ద్రోహుల సమాచారంతో నిజాం సైన్యం సాయన్నను చుట్టుముట్టి బంధించింది.

ప్రజా వ్యతిరేకత పెరుగుతుందనే భయంతో నిజాం సర్కార్ మొదట ఆయనను చంపవద్దని (మార్ మత్ చోడో) హుకుం జారీ చేసినప్పటికీ, స్థానిక భూస్వాముల ఒత్తిడితో ఆ ఉత్తర్వులు మార్చబడ్డాయి.

1890 డిసెంబర్ 10న నిజాం సైన్యం సాయన్న తల నరికి, భయానక వాతావరణం సృష్టించడానికి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి సమీపంలోని తిర్మల దేవుని గుట్టపైకి విసిరేసింది.

**చారిత్రక గుర్తింపు...**

పండుగ సాయన్న భౌతికంగా మరణించినా, తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, ఆత్మగౌరవానికి ఆయన ప్రతీకగా నిలిచారు. తెలంగాణ కళాకారులు, ముఖ్యంగా డక్కలి బాలాచారులు తమ 12 మెట్ల కిన్నెర వాయిద్యంపై సాయన్న వీరోచిత పోరాటాన్ని పాటల రూపంలో నేటికీ ఆలపిస్తూనే ఉన్నారు. ప్రతి ఏటా ఆయన వర్ధంతి వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహిస్తుంటారు.

# పేదలు, బలహీన వర్గాల కోసం పోరాడిన మహనీయుడు పండుగ సాయన్న

- మంత్రి వాకిటి శ్రీహరి
- నవాబుపేటలో పండుగ సాయన్న కాంస్య విగ్రహం ఆవిష్కరణ
- అక్టోబర్ 22న రవీంద్రభారతిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 14 (జనంసాక్షి):** పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన పండుగ సాయన్న ఆశయాలను భావితరాలకు అందించాలని రాష్ట్ర క్రీడలు, పశు సంవర్ధక, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండల కేంద్రంలో పండుగ సాయన్న





మిగతా 10లో..

కాంస్య విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పండుగ సాయన్న ఒక కులానికే పరిమితమైన నాయకుడు కాదని, సమాజంలోని అన్యాయాలు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ప్రజానాయకుడని పేర్కొన్నారు. నిజాం పాలనలో దొరలు, దేశ్‌ముఖ్‌ల దోపిడీని ఎదిరించి పేదలకు అండగా నిలిచారని గుర్తుచేశారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, సర్దార్ పాపన్న, కొమురం భీమ్ వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని అన్ని వర్గాల ప్రజలు

# స్త్రీనిధి రుణాల రికవరీ, క్రెడిట్ పంపిణీలో పురోగతి సాధించాలి

## వెనుకబడిన మండలాలు, సీసీల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్ ప్రియాంక

**నారాయణపేట జిల్లా బ్యూరో, అక్టోబర్ 14 (జనంసాక్షి):** స్త్రీనిధి రుణాల రికవరీ, క్రెడిట్ పంపిణీతో పాటు స్వయం సహాయక సంఘాలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో మరింత పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. వెనుకబడిన మండలాలు, తక్కువ పనితీరు కనబరుస్తున్న కమ్యూనిటీ కోఆర్డినేటర్ల (సీసీ) పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్త్రీనిధి క్రెడిట్ కో–ఆపరేటివ్ ఫెడరేషన్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను లక్ష్యాల మేరకు అమలు చేయాలన్నారు.

స్త్రీనిధి రుణాల రికవరీలో ప్రస్తుత పురోగతి సంతృప్తికరంగా ఉన్నప్పటికీ మరింత



మిగతా 10లో..

మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. తక్కువ రికవరీ ఉన్న సంఘాలు, ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణతో రికవరీ పెంచాలని సూచించారు. ప్రతి వారం మండలాల వారీగా పురోగతిని సమీక్షించాలని, ప్రతి నెలా సీసీల పనితీరును అంచనా వేయాలని ఆదేశించారు. రాబోయే మూడు నెలల్లో

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి



- జిల్లాలో అక్టోబర్ 15, 16 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు
- 18 ఏళ్లు నిండిన యువతకు ఓటు హక్కు పొందే అవకాశం
- పోలింగ్ కేంద్రాల్లో ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్

మిగతా 10లో..

**మెదక్ బ్యూరో, అక్టోబర్ 14 (జనంసాక్షి):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు ఓటరు జాబితాలో అర్హులైన వారందరి పేర్లు ఉండేలా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.

# ఓటరు జాబితాలో పేరు లేదా?
# 15, 16 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు

- అర్హులైన యువత, పౌరులు ఫారం-6 ద్వారా నమోదు చేసుకోవాలి
- జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు నమోదు శిబిరాలు
- కలెక్టర్ ప్రతీక్ జైన్



మిగతా 10లో..

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 14 (జనంసాక్షి):** జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈ నెల 15, 16 తేదీల్లో ఓటరు నమోదు కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటరు జాబితాలో చోటు కల్పించడం, అనర్హుల

# సంగారెడ్డి అభివృద్ధికి మరో ముందడుగు

- 31, 11వ వార్డుల్లో రూ.80 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం
- మున్సిపల్ చైర్మన్ కూన వనిత



**సంగారెడ్డి, అక్టోబర్ 14 (జనంసాక్షి):** సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 31వ, 11వ వార్డుల్లో సుమారు రూ.80 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్. బుధవారం ప్రారంభించారు.

**ముఖ్య అతిథి నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ..** సంగారెడ్డి పట్టణంలోని వార్డులు అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాయని అన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రజల అవసరాలను గుర్తించి పనిచేస్తున్న మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్‌తో పాటు పాలకవర్గాన్ని అభినందించారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ మాట్లాడుతూ, సంగారెడ్డి పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సతీశ్ రెడ్డి, దశరథ్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్, తులసిరామ్, శ్రీశైలం, అన్వర్, రామచందర్ గౌడ్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సిబ్బంది కొరతతో సతమతమవుతున్న బెజ్జంకి పీహెచ్‌సీ



- వైద్యం కోసం వచ్చిన ప్రజలకు అవస్థలు
- ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి
- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకి ఏఐవైఎఫ్ వినతి

**బెజ్జంకి, అక్టోబర్ 14 (జనంసాక్షి):** బెజ్జంకి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది కొరతను తక్షణమే పరిష్కరించి, ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని కోరుతూ బుధవారం మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణకు ఏఐవైఎఫ్ బెజ్జంకి మండల సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్ మాట్లాడుతూ ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది లేకపోవడంతో పేద,మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 24 గంటల వైద్య సేవలు అందించాల్సిన ఆసుపత్రిలో స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఫార్మసిస్ట్‌తో పాటు ఇతర ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అవసరమైన మందులు,వైద్య పరికరాలను అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో మాట్లాడి ఖాళీ పోస్టులను భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు అంతటి రాకేష్, కల్లూరి బాలమల్లు, బోనగిరి స్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లూరులో హాష్ ఆయిల్ విక్రయానికి యత్నం.. ఇద్దరి అరెస్ట్..

**తెల్లాపూర్ సమీపంలో కిలో హాష్ ఆయిల్, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం..**





**రామచంద్రాపురం, అక్టోబర్ 14(జనంసాక్షి):** హాష్ ఆయిల్ అక్రమంగా విక్రయించేందుకు ప్రయత్నించిన ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను కొల్లూరు పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. తెల్లాపూర్ సమీపంలోని ఓఆర్ఆర్ ఎగ్జిట్-2 సర్కిల్ వద్ద న్యూ సర్వీస్ రోడ్డుపై హాష్ ఆయిల్ విక్రయించేందుకు యత్నిస్తున్న రబి పాంగి (29), ఖేమా మిర్గన్ (41)లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి కిలో హాష్ ఆయిల్, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో ఒడిశాకు చెందిన మరో వ్యక్తి వద్ద హాష్ ఆయిల్ కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో కూలీలకు విక్రయించేందుకు తీసుకొచ్చినట్లు నిందితులు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి, నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు.

**ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి:**

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, మాదకద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలని కోరారు.

# కాంగ్రెస్ నేతల ఆత్మీయ కలయిక



**కోహీర్, అక్టోబర్ 14 (జనంసాక్షి):** స్టేట్ ఎలక్ట్రిసిటీ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో కాంగ్రెస్ నేతల ఆత్మీయ కలయిక చోటు చేసుకుంది. కార్యక్రమానికి హాజరైన టీజీఐఐసీ చైర్‌పర్సన్, మాజీ డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డిని కోహీర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు టి. సువర్ణ మల్లన్న పటేల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను ఆత్మీయంగా పలకరించి కొద్దిసేపు సమావేశమయ్యారు. పూజా కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. నాయకుల పరస్పర పలకరింపులతో కార్యక్రమ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణంతో పాటు ఆత్మీయత వెల్లివిరిసింది.

## భూభారతి-భూముల

# రీ సర్వేపై అవగాహన గ్రామసభ



**కొల్చారం, అక్టోబర్ 14 (జనంసాక్షి):** మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి-భూముల రీ సర్వేపై అవగాహన గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని) ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామసభలో భూభారతి, భూముల రీ సర్వేకు సంబంధించిన అంశాలపై రైతులకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, కొల్చారం తహసీల్దార్ శ్రీనివాస చారి, డీఏఓ, మండల సర్వేయర్ మొగులయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీజేవైఎం కొల్చారం

# మండల అధ్యక్షుడిగా అక్కెం ప్రవీణ్ యాదవ్

**నూతన అధ్యక్షుడికి బిజెపి నాయకుల శుభాకాంక్షలు**



**కొల్చారం, అక్టోబర్ 14(జనంసాక్షి):** భారతీయ జనతా యువమోర్చా కొల్చారం మండల అధ్యక్షుడిగా నియమితులైన అక్కెం ప్రవీణ్ యాదవ్‌కు బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి కొల్చారం మండల అధ్యక్షుడు ఘనపూర్ పంతులు హరీష్ మాట్లాడుతూ.. అక్కెం ప్రవీణ్ యాదవ్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు కట్టుబడి ఉంటూ యువతను సంఘటితం చేసి పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. ఆయన నాయకత్వంలో కొల్చారం మండలంలో యువమోర్చా మరింత బలోపేతం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు పోతంశెట్టిపల్లి సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్, బిజెపి మెదక్ జిల్లా ఓబిసి మోర్చా కార్యదర్శి యాదగిరి, బిజెపి కొల్చారం మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని, పల్లె రవికాంత్ నేత, బిజెపి మెదక్ జిల్లా మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షుడు మహమ్మద్ ఖలీల్, బీజేవైఎం నాయకుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి, ఎమ్మెల్సీ

# మహమ్మద్ ఫరీదుద్దీన్ జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ



**ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు**

**కోహీర్, అక్టోబర్ 14 (జనంసాక్షి):** మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మహమ్మద్ ఫరీదుద్దీన్ సాహెబ్ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కోహీర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏటీఎంఏ చైర్మన్ రామలింగారెడ్డి సాబ్ హాజరై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మహమ్మద్ ఫరీదుద్దీన్ సాహెబ్ జయంతిని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా నాయకులు ముందుకు సాగాలని, పేదలకు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సహాయ సహకారాలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రోగులకు పండ్లు పంపిణీ చేయడం ద్వారా వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపడంతో పాటు మానవతా విలువలను చాటిచెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లన్న పటేల్, మున్సిపల్ చైర్మన్ అశోక్ అన్న, వైస్ చైర్మన్ ఎం.ఏ. హన్నన్ జావేద్, టౌన్ అధ్యక్షుడు ముజఫర్ హుస్సేన్, అహ్మద్ బలాలా, శ్రీకాంత్, గగదేశ్, కౌన్సిలర్లు, మాజీ వీఎంపీపీ షకీర్ అలీ, అజ్జు పటేల్, సర్పంచ్ అహ్మద్ అలీ సాబ్, యూసుఫ్ పటేల్, అబ్దుల్ మతీన్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు



**చేర్యాల, అక్టోబర్ 14 (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన రిటైర్డు జెన్కో ఎస్ఈ కాటం సంజీవయ్య-రిటైర్డ్ టీచర్ తేజల కుమారుడు సాత్విక్-సమీన ల వివాహా వేడుకలు బుధవారం వెలికట్టలోని పవార్ కన్వెన్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతితులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎమ్మెల్యేలు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, సీహెచ్ రాజారెడ్డి, కాటం లింగయ్య, నాగపురి రాజలింగం లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. శుభాకాంక్షలు తెలిపి వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఆయా శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## భక్తి భావంతో భజనలు...

• ఘనంగా దేవి నవరాత్రులు....



పెద్ద శంకరంపేట, అక్టోబర్ 14 (జనంసాక్షి): పెద్ద శంకరంపేట మండలం విరోజిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత శోభాయమానంగా నిర్వహిస్తున్నారు గ్రామస్థులు. యువతరంలో భక్తిభావం వెల్లి విరుస్తుంది. భవాని దీక్షా పరులు కఠినమైన దీక్ష నియమాలు పాటిస్తూ శ్రద్ధగా భవాని నవరాత్రులు నిర్వహిస్తూ భావితరాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. మండపంలో వివిధ రకాల పూజలు, నైవేద్యాలు, సేవల ద్వారా తమ భక్తి చాటుకుంటున్నారు. దుర్గా నవత్రుల్లో భాగంగా మూడవ రోజు సందర్భంగా భవాని దీక్షా పరులు, గ్రామస్థులు మండపం వద్ద భజనలు కీర్తనలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో దుర్గాభవాని యూత్ అసోసియేషన్ సభ్యులు, అర్చకులు, రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్ర శేఖర్, బాదినపల్లి, శివకుమార్, నక్క, నరసింహులు, కుమ్మరి సాయిలు, నరేష్, చిట్టి, భాను,మల్లేశం, ఉపేందర్, యాదగిరి, డీలర్. సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలమడుగు గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగం

• డీఎల్‌పీఓ ఎంక్వయిరీ

మెదక్ అర్బన్, అక్టోబర్ 14 (జనం సాక్షి): అక్టోబర్ 4న ర్యాలమడుగు గ్రామపంచాయతీ దుర్వినియోగంపై ప్రచురించిన తెలిసిందే. మెదక్ మండలం ర్యాలమడుగు గ్రామ పంచాయతీకి చెందిన 15,16వ ఆర్థిక సంఘం నిధులను సర్పంచ్ దుర్వినియోగం చేశారంటూ గ్రామ వార్డు సభ్యులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన ఎర్రుల నాగరాజు, వార్డు సభ్యులు తలారి రవి, పాతూరి కృష్ణ, మంగళి అనూరాధ కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం... 2025-26, 2026-27 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి 15, 16వ ఆర్థిక సంఘం ద్వారా రూ. 14,20,680/- గ్రామ పంచాయతీ ఖాతాలో జమ అయ్యాయి. అయితే ప్రస్తుత గ్రామ సర్పంచ్ ఈగ రవి ఈ ఏడాది ఫిబ్రవరి 5 నుండి సెప్టెంబర్ 7 వరకు జీపీ ఖాతా నుండి రూ. 11,89,792/- లను డ్రా చేశారు. అందులో రూ. 3,76,828/- పాత బకాయిల కింద చెల్లించగా...

1.రూ. 1,39,828/- వెంకటాపురం శైలజ గారికి
2.రూ. 91,000/- గుజ్జరి బిక్షపతి గారికి
3.రూ. 32,000/- కరెంటు బకాయి
4.రూ. 1,14,000/- పారిశుధ్య కార్మికులకు చెల్లించారు.

మిగతా రూ. 8,12,961/- నగదును సర్పంచ్ ఈగ వినోద్, ఈగ భవాని, కొండి వెంకటేశం, కొండల్ రెడ్డి పేర్లపై డ్రా చేసి, ఎలాంటి బిల్లుల పనులు, రిపేర్లు, డీజిల్, పారిశుధ్యం పేరిట ఎలాంటి తీర్మానాలు, బిల్లులు లేకుండా, సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా లెక్కలు వ్రాసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఫిర్యాదులో ఆరోపించారు. జనరల్ బాడీ మీటింగ్‌లో లెక్కలు అడిగితే వార్డు సభ్యులకు సమాధానం చెప్పకుండా బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. కావున ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి, గ్రామ అభివృద్ధికి వినియోగించాల్సిన నిధులను రక్షించి, నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్న సర్పంచ్ ఈగ రవి పై చట్టపరమైన చర్యలు తీసుకుని తమ గ్రామానికి న్యాయం చేయాలని కోరారు. ఈ ఫిర్యాదును కలెక్టర్ కార్యాలయం 28/09/2026 న స్వీకరించి, డిఎల్‌పిఓ కి ఎంక్వైరీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. గ్రామపంచాయతీ దుర్వినియోగంపై జిల్లాలో కలకలం లేపింది బుధవారం డివిఎల్ పి ఓ అధికారి యాదయ్య, ఎంపీవో హనుమంతరావు ర్యాల్యామడుగు గ్రామ పంచాయతీలో ఎంక్వయిరీ చేసి గ్రామ వార్డు సభ్యులు గ్రామ ప్రజల నివేదిక మరియు గ్రామపంచాయతీ రికార్డులు ఎంక్వయిరీ చేసి ఫైల్ చేసుకుని వెళ్లారు డిఎల్‌పిఓ యాదయ్యను వివరణ కోరగా ఎంక్వయిరీ జరుగుతుందిఅని తుది నిర్ణయం జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ డిపిఓ యాదయ్య నిర్ణయం తీసుకుంటారని వారు తెలిపారు



## తిమ్మాయిపల్లిలో అంగరంగ వైభవంగా శ్రీదేవి శరన్నవరోత్సవాలు

### మహాచండిక దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



నంగునూరు, అక్టోబర్ 14 (జనం సాక్షి): నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో శ్రీదేవి శరన్నవరాత్రులను పురస్కరించుకుని 'ది రాక్ స్టార్ అసోసియేషన్' మరియు 'రెడ్డి సంఘం' ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారు భక్తులకు మహా చండిక దేవి అవతారంలో దర్శనమిచ్చి విశేష పూజలందుకున్నారు. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని అజయ్ శర్మ, రోహితులు మాట్లాడుతూ.. భక్తుల కొంగుబంగారమైన అమ్మవారి కృప గ్రామ ప్రజలందరిపై ఉండాలని, గ్రామం సుభిక్షంగా, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. నవరాత్రుల వేళ గ్రామమంతా ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతోందని తెలిపారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో రాక్ స్టార్ యూత్ సభ్యులు, రెడ్డి సంఘం సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, భక్తులు, చిన్నారులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నాగూర్ బి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



కంగ్టి, అక్టోబర్ 14 (జనంసాక్షి): సంగారెడ్డి జిల్లా కంగ్టి పరిధిలోని నాగూర్ బి గ్రామంలో సహారా రూరల్ హెల్త్ సెంటర్, ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ.. బీపీ, షుగర్‌తో పాటు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సలహాలు అందించారు. అవసరమైన వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామీణ ప్రజలు చిన్న ఆరోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా, ముందుగానే వ్యాధులను గుర్తించి అవగాహన పెంచడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. బీపీ, షుగర్ వంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ సూచించారు. శిబిరం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేయగా, గ్రామీణ ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు సహారా రూరల్ హెల్త్ సెంటర్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.



## అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

• తుల్జా భవాని ట్రేడర్స్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

రాయికోడ్, అక్టోబర్14 (జనంసాక్షి): మండల కేంద్రమైన రాయికోడ్ లోని చర్ల రాయిపల్లి తోపాటు వివిధ గ్రామాలలో దేవీ నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.ఈ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజైన బుధవారం అన్నపూర్ణ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శమిచ్చారు.రాయి పల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపం వద్ద రాయికోడు చౌరస్తా లోని శ్రీ తుల్జా భవాని ట్రేడర్స్ & ఫర్టిలైజర్స్ ప్రోపరేటర్ తుల్జారం,నవీన్,దశరథ్ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలు అమ్మవారి మండపాలలో అర్చకులు శాస్త్రకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల భక్తులు, భజన మండల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తుక్కాపూర్ వాగులో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట!

• వాగు అంచున ట్రెంచ్.. ఇసుక తరలిస్తే కఠిన చర్యలు!
• తహసిల్దార్ శ్రీనివాస చారి



కొల్చారం, అక్టోబర్ 14 (జనంసాక్షి): కొల్చారం మండలంలోని తుక్కాపూర్ గ్రామ పరిధిలో వాగు నుంచి ప్రతిరోజూ ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు వాగులోకి వెళ్లే ఇసుక తీయకుండా వాగు అంచు నుండి ట్రెంచ్ వేయడం జరిగిందని మండల తహసిల్దార్ శ్రీనివాస్ చారి తెలిపారు.వాహనాల ద్వారా ఇసుకను తరలించకుండా ఈ చర్యలు చేపట్టామని తెలిపారు. ఇకపై ఎవరైనా వాహనాల ద్వారా ఇసుకను తరలించినట్లు గుర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాగుల్లో అక్రమంగా ఇసుక తవ్వకాలు, రవాణా చేపడితే ఉపేక్షించేది లేదని తాసిల్దార్ స్పష్టం చేశారు.

# బాలికలు తమ హక్కులను తెలుసుకోవాలి

• బాలసదన్‌లో న్యాయ అవగాహన కార్యక్రమం
• జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య




సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 14 (జనంసాక్షి): అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా సంగారెడ్డిలోని బాలసదన్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం బాలికలకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి. సౌజన్య ముఖ్య అతిథిగా హాజరై బాలికలకు వివిధ చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో బాలికలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యమిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. బాలల హక్కులు, విద్యా హక్కు, బాల్యవివాహాల నిషేధం, బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, అక్రమ రవాణా నివారణకు సంబంధించిన చట్టాల గురించి వివరించారు.

బాలికలపై వేధింపులు, వివక్ష, అన్యాయం జరిగినప్పుడు మౌనంగా ఉండకుండా తల్లిదండ్రులు, నమ్మకమైన పెద్దలు లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను గుర్తించాలని, వ్యక్తిగత భద్రతపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అంతర్జాలంలో అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అంతర్జాల వేధింపుల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అర్హులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని, ఆర్థిక ఇబ్బందులు న్యాయ సహాయం పొందేందుకు అడ్డంకి కాకూడదని సౌజన్య పేర్కొన్నారు. అవసరమైనప్పుడు న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి న్యాయ సలహా, సహాయం పొందవచ్చని తెలిపారు.

బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత, సమానత్వం, సాధికారతకు ప్రాధాన్యమివ్వాలని పిలుపునిచ్చారు. బాలికలు తమ ప్రతిభను గుర్తించి, లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రోత్సహించారు. బాలికలకు తమ సమస్యలను స్వేచ్ఛగా వెల్లడించేలా సురక్షితమైన వాతావరణం కల్పించాలని సూచించారు.

# పండగకు టీజీఎంఎస్ బాలికల హాస్టల్ సిబ్బందికి వేతనాలు లేనట్లేనా..?

**రేగోడు, అక్టోబర్14 (జనంసాక్షి):** బతుకమ్మ- దసరా పండగ వేల పండగ ఖర్చులు మొదలుకొని పిల్లలు సెలవుల్లో వచ్చి ఇంటి వద్ద గడుపుతారు ఖర్చులు ఉంటాయని టీజీఎంఎస్ బాలికల హాస్టల్ సిబ్బంది పండగ ముందు వేతనాలు రాక ఇబ్బందు లకు గురై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీజీఎంఎస్ హాస్టల్ ప్రారంభం అయినప్పటినుండి జులై నెల వేతనలు ఒకటే వచ్చాయని, జూన్ ,ఆగస్టు, సెప్టెంబర్ నెలల వేతనాలు రాలేవని అన్నారు.

ఉదయం 6 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు వంట సిబ్బంది విధులు నిర్వహిస్తామని, సాయంత్రం ఏడు నుండి ఉదయం వరకు మిగతా సిబ్బంది విధులు నిర్వహిస్తారని అతి తక్కువ వేతనాలతో కష్టపడి విధులు నిర్వహిస్తే పండగ పూట



కూడా వేతనాలు రాకపోతే ఎలా అని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

పండగకు వేతనాలు వచ్చే విధంగా సంబంధిత శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ గారు వేతనాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని టీజీఎంఎస్ బాలికల హాస్టల్ సిబ్బంది కోరారు.

**టీజీఎమ్ఎస్ పాఠశాల హాస్టల్ వార్డెన్ స్వరూప వివరణ..**

పై విషయమై టీజీఎంఎస్ హాస్టల్ వార్డెన్ స్వరూపను "జనంసాక్షి" ఫోన్లో వివరణ కోరగా రెండు మూడు రోజులలో డబ్బులు సిబ్బందికి అకౌంట్లో కచ్చితంగా జమ అయ్యే విధంగా చూస్తానని తెలిపారు.

# శివపార్వతుల కల్యాణనికి హాజరైన ఎమ్మెల్యే



**శివ్వంపేట, అక్టోబర్ 14** శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామంలో నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ రమా కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా భవాని మండపంలో బుధవారం శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మండపంలో కొలువైన దుర్గా మాత ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి ఉత్సవాలు భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని, ఇలాంటి ధార్మిక కార్యక్రమాల నిర్వహణతో మన సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందుతాయన్నారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగరబోయిన రాములు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, ఆత్మకమిటీ మాజీ ఛైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు మర్రి మహేందర్ రెడ్డి, చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా, ఉప సర్పంచ్ శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ రేవా సాన్వి రమాకాంత్ రెడ్డి, నాయకులు భరత్ రెడ్డి, సోమన్నగారి రామాగౌడ్, ఉపాధ్యాయులు వేణుగోపాల్, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, భక్తులు, పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి...





**టేక్మాల్, అక్టోబర్ 14 (జనంసాక్షి):** టేక్మాల్ మండలం షాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలోని దండువాని కుంట తం డాలో విషాదం చోటు చేసుకుంది. విద్యుత్ షాక్‌కు గురై విస్లావత్ అనిల్ అనే వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల వివరాల ప్రకారం. అనిల్ ట్రాన్స్‌ఫార్మర్‌పై విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ క్రమంలో అకస్మాత్తుగా విద్యుత్ షాక్ తగలడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.ఈ ఘటనతో దండువాని కుంట తండాలో విషాదఛాయలు అలుము కున్నాయి.అనిల్ మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. విద్యుత్ మరమ్మతుల సమయంలో చోటుచేసుకున్న ఈ ప్రమాదం స్థానికంగా కలకలం రేపాయి. ఘటనా స్థలానికి పోలీ సులు అల్లాదుర్గం సిఐ రేణుక, టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్, చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మహాచండీగా.. వనదుర్గమ్మ



**పాపన్నపేట, అక్టోబర్ 14 (జనంసాక్షి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వన దుర్గమ్మ ఆలయం. వనదుర్గా క్షేత్రంలో, గోకుల్ షెడ్‌లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవం గా జరుగుతున్నాయి. నాల్గవ రోజు బుధవారం వనదుర్గా మాతను మహాచండీ (కూష్మాం డ) రూపంలో,ఆకుపచ్చ రంగు వస్త్రాలంకరణ, వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అర్చకులు మాతకు విశేష పూజలు చేపట్టారు.

# మహాచండి దేవిగా శ్రీ బంగారు మైసమ్మ



**జడ్చర్ల, అక్టోబర్ 14 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావే రమ్మపేట ఐబీ బంగ్లా సమీపంలో, 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 4వ రోజు బుధవారం అమ్మవారు శ్రీ మహాచండి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి, ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పూజా కార్యక్రమంలో గోనెల నరేందర్ మహేశ్వరి, విజయ్ కుమార్ గౌతమి ప్రియాంక, పోల శ్రీనివాసులు అరుణమ్మ, శ్రీహర్ష శ్రీలేఖ దంపతులు, సాయి విజయ్, భక్తులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్యానికి పెద్దపీట.. ఉచిత వైద్య శిబిరం విజయవంతం..

- **100 మందికి పైగా జర్నలిస్టులకు వైద్య సేవలు**

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 14 (జనంసాక్షి):** జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) పెద్దపీట వేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. ఫైసల్, జిల్లా అధ్యక్షుడు బందారు యాదగిరి పేర్కొన్నారు. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా సంగారెడ్డిలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది.

ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సందర్శించి నిర్వాహకులను అభినందించారు. పని ఒత్తిడితో విధులు నిర్వహించే జర్నలిస్టులు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవా లని సూచించారు. స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో, సన్‌రైజ్ ఆసు పత్రి, రథసారథి తెలుగు దినపత్రిక సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు.





**ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫైసల్ మాట్లాడుతూ...** యూనియన్ రాష్ట్ర శాఖ స్ఫూర్తితో జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సహకరించిన ఆసుపత్రి యాజమాన్యానికి, రథసారథి పత్రిక నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు బందారు యాదగిరి మాట్లాడుతూ, జర్నలిస్టుల ఆరోగ్య పరి రక్షణ, సంక్షేమం కోసం జిల్లాలో మరిన్ని కార్యక్రమా లు చేపడతామని పేర్కొన్నారు. జర్నలిస్టులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సన్‌రైజ్ ఆసుపత్రి అధినేత డాక్టర్ స్వామిగౌడ్ ఆధ్వర్యంలో గుండె, మధుమేహం, ఎముకలు, మెదడు, నాడీ సంబంధిత వ్యాధులు, చిన్నపిల్లలు, మహిళలు, సాధారణ వైద్య విభాగాలకు చెందిన నిపుణులు పరీక్షలు నిర్వహించారు. అవసర మైన వైద్య సలహాలు అందించడంతో పాటు ఉచితం గా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 100 మందికి పైగా జర్నలిస్టులు వైద్య సేవలు పొందారు. కార్యక్రమంలో జిల్లా ప్రజాసంబంధాల అధికారి విజయలక్ష్మి,అదనపు ప్రజాసంబంధాల అధికారి ఏడు కొండలు, టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు జావిద్, ప్రధాన కార్యదర్శి రవికుమార్‌తో పాటు వివిధ జర్న లిస్టు సంఘాల నాయకులు, మీడియా ప్రతినిధులు పాల్గొని నిర్వాహకులను అభినందించారు.

## ఎమ్మెల్సీ ప్రొఫెసర్

# కోదండరాం ను కలిసిన ఉద్యమకారులు



**చేర్యాల, అక్టోబర్ 14 (జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం వెబ్ సైట్ ను త్వరగా ఏర్పాటు చేయాలని కోరుతూ చేర్యాల మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు అంబటి అంజయ్య, ప్రధాన కార్యదర్శి అందె అశోక్, బండోజు భాస్కర్ లు బుధవారం సిద్దిపేట జిల్లా వెలికట్ట గ్రామ పరిధిలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరైన కేకే కమిటీ సభ్యులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యమకారుల సమస్యలను వివరించారు. వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# ఘనంగా శ్రీ వాసవి మాత తులాభారం



**మక్తల్, అక్టోబర్ 14 (జనంసాక్షి):** మక్తల్‌లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శ్రీ లలితాదేవి అలం కరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, కలశ పూజ లు నిర్వహించగా, సాయంత్రం సామూహిక బతుకమ్మ పూజలు, కుంకుమార్చనలు నిర్వహిం చారు. అనంతరం అమ్మవారిని శేష వాహనంపై పట్టణంలో ఊరేగించారు. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన అమ్మవారి తులాభార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు, దాతలు బెల్లం, నాణేలు, పండ్లతో తులాభారం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. దంపతులు, మహిళలు, పురుషులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆర్యవైశ్య సం ఘం, మహిళా సంఘం, యువజన సంఘం, వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు, స్థానిక దాత లు, పట్టణ ప్రజలు పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

## కొల్చారంలో

# ఘనంగా దుర్గభవాని నవరాత్రులు



**కొల్చారం, అక్టోబర్ 14(జనంసాక్షి):** కొల్చారం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా జరుగుతున్న దుర్గ భవాని శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

మహా చండీ అలంకరణ మండల కేంద్రంలోని శివాలయంలో కొలువైన దుర్గాభవాని అమ్మవారికి వేద పండితులు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో మహా చండి అవతారంలో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు.

పూజా కార్యక్రమంలో రాము, లాస్య, శ్రవణ్, లహరి దంపతులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు సమర్పించారు. పూజల అనంతరం పాండ్ర వెంకటేశం శ్రీను కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులకు మహాప్రసాదం వితరణ చేశారు. అమ్మవారి కృపతో భక్తులందరూ అన్నివేళలా చల్లగా ఉండాలని, పాడిపంటలతో పాటు సకల ఐశ్వర్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో దుర్గ భవాని ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# బాలికపై లైంగిక దాడి.. నిందితుడికి ఏడేళ్ల జైలు శిక్ష

- రూ.20 వేల జరిమానా విధించిన ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు
- నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులను అభినందించిన మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు



**మెదక్ బ్యూరో, అక్టోబర్ 14 (జనంసాక్షి):** బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి ఏడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు తీర్పునిచ్చినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. కేసు వివరాలు వెల్లడిస్తూ.....ఇక్కిరి శ్రీశైలం (25) ఆటో నడుపుతూ, ప్లంబర్‌గా జీవనం సాగించేవాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మెల్లూరు నుంచి తూప్రాన్‌కు ఆటో నడుపుతున్న సమయంలో కళాశాలకు వెళ్లేందుకు వేచి ఉన్న 17 ఏళ్ల బాలికను ఆటోలో ఎక్కించుకోవడంతో ఆమెతో పరిచయం ఏర్పడింది. అనంతరం ఇద్దరూ ఫోన్ నంబర్లు మార్చుకున్నారు. కొంతకాలం తర్వాత బాలికను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని చెప్పగా ఆమె నిరాకరించింది.

అయినప్పటికీ, బాలికను బలవంతంగా తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడాలని నిందితుడు పథకం వేశాడు. 16.04.2021న బాలిక కుటుంబ సభ్యులు పొలం పనులకు వెళ్లిన సమయంలో ఆమె ఇంటి వద్దకు వెళ్లి బైక్ ఎక్కాలని బలవంతం చేశాడు. బాలిక నిరాకరించడంతో కత్తితో బెదిరించి, బాసర, ఆదిలాబాద్ తదితర ప్రాంతాలకు తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం బాలిక తండ్రికి ఫోన్ చేసి తూప్రాన్‌లో ఉన్నట్లు సమాచారం ఇచ్చాడు. దీంతో తండ్రి బాలికను ఇంటికి తీసుకెళ్లాడు. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు 27.04.2021న ఎల్దుర్తి ఎస్ఐ మహేందర్ కేసు నమోదు చేశారు. అప్పటి తూప్రాన్ డీఎస్పీ కిరణ్ కుమార్ దర్యాప్తు నిర్వహించి అవసరమైన సాక్ష్యాధారాలను సేకరించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య కోర్టులో బలమైన వాదనలు వినిపించారు. దీంతో ఫాస్ట్‌ట్రాక్ పోక్సో కోర్టు న్యాయమూర్తి ఆర్.ఎం. సుభవాలి నిందితుడికి ఏడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.20 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, కోర్టు లైజనింగ్ అధికారులు ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ కృష్ణ గౌడ్, సీడీఓ ప్రవీణ్ సహకరించారు. నిందితుడికి శిక్ష పడేలా సమన్వయంతో పనిచేసిన అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## అలయ్ బలయ్
## ఆత్మీయ సన్మాన సభకు కలెక్టర్,ఎస్పీకి ఆహ్వానం



**రామాయంపేట, అక్టోబర్ 14 (జనంసాక్షి):** రామాయంపేట తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 16న రామాయంపేటలో మెహర్‌సాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న 'అలయ్ బలయ్ ఆత్మీయ సన్మాన' కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరుకావాలని కోరుతూ మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్,జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు లకు ఫోరం ప్రతినిధులు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉద్యమకారులను గౌరవించి, ఆత్మీయంగా సన్మానించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యమకారులు, ప్రజాసంఘాల నాయకులు, తెలంగాణ ఉద్యమ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫోరం అధ్యక్షుడు మాజీ ఎంపీపీ గుండా దాస్ (ఎల్లం),దంతేపల్లి సర్పంచ్ మస్కూరి బాల్ రాజు,ఝాన్సీ లింగాపూర్ సర్పంచ్ మానేగాళ్ల రామకృష్ణ,మాసాయిపేట మల్లేశం, సల్మాన్ పిలుపునిచ్చారు.

## భూభారతి-భూముల రీ సర్వేపై అవగాహన గ్రామసభ

- అప్పాజీపల్లిలో రైతులకు అవగాహన కల్పించిన రెవెన్యూ అధికారులు



**కొల్చారం, అక్టోబర్ 14 (జనంసాక్షి):** మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి-భూముల రీ సర్వేపై అవగాహన గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని) ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామసభలో భూభారతి, భూముల రీ సర్వేకు సంబంధించిన అంశాలపై రైతులకు, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, కొల్చారం తహసీల్దార్ శ్రీనివాస చారి, డిప్యూటీ తహసిల్దార్ నాగ వర్ధన్, మండల సర్వేయర్ మొగులయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, సంబంధిత అధికారులు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి గైనకాలజిస్ట్ నియామకం

- ఎంపీ రఘునందన్‌రావు ప్రత్యేక చొరవతో మహిళలకు మెరుగైన వైద్యం




**రామాయంపేట,అక్టోబర్ 14(జనంసాక్షి):** మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు ప్రత్యేక చొరవతో రామాయంపేట (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) ప్రభుత్వ ఆసుపత్రికి గైనకాలజిస్ట్ వైద్యురాలిని నియమించినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. ఆసుపత్రి ప్రారంభమైన ఎనిమిదేళ్లుగా మహిళా వైద్య నిపుణులు లేకపోవడంతో మహిళలు చికిత్స కోసం మెదక్, సిద్దిపేట, కామారెడ్డి, దుబ్బాక పట్టణాలకు వెళ్లాల్సి వచ్చేదని పేర్కొన్నారు. తాజా నియామకం తో రామాయంపేట తో పాటు పరిసర నాలుగు మండలాల మహిళలకు స్థానికంగానే వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఆసుపత్రిలో దంత వైద్య చికిత్సలకు అవసరమైన డెంటల్ కుర్చీని ఎంపీ తన సొంత నిధులతో అందజేశారని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొచ్చేందుకు ఎంపీ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్‌రావుకు బీజేపీ నాయకులు, ప్రాంత ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మాపూర్ సర్పంచ్ గొల్లపల్లి నవీన్ గౌడ్, అక్కన్నపేట సర్పంచ్ బక్కయ్యగారి యాదగిరి,కౌన్సిలర్ జె.శంకర్‌గౌడ్, పబ్బ సత్యనారాయణ, భానుచందర్, మేకల లావణ్య,చిమ్మనమేన అశోక్,కటిక కార్తీక్,వి.దామోదర్‌రావు, పోచమ్మల కన్నయ్య,బండి యాదగిరి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- కోహెడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శెట్టి సుధాకర్



**కోహెడ, అక్టోబర్ 14 (జనంసాక్షి):** మండలంలోని ధర్మసాగర్పల్లి, శనిగరం గ్రామాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశాలను పార్టీ మండల శెట్టి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పార్టీ అధ్యక్షుడు శెట్టి సుధాకర్ కోరారు. ధర్మసాగర్ పల్లి , శనిగరం గ్రామాల్లో ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శెట్టి సుధాకర్ మాట్లాడుతూ, మాజీ సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతా నికి కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బూత్ అధ్యక్షులు, ఇతర నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

ఇంటింటికీ వెళ్లి ప్రభు త్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ద్వారా ప్రజలకు కలిగే ప్రయో జనాలపై అవగాహన కల్పించాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను తెలుసుకొని, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశాల్లో ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆకునూరు గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక వాయిదా

- కాంగ్రెస్ గ్రామ నాయకులతో కొమ్మూరి దిశా నిర్దేశం



**చేర్యాల, అక్టోబర్ 14(జనంసాక్షి):** ఆకునూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎన్నికను నెల రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తెలిపారు. బుధవారం చేర్యాల పట్టణంలోని కొమ్మూరి నివాసంలో ఆకునూరు గ్రామ కాంగ్రెస్ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కాంగ్రెస్ గ్రామ కమిటీ నియామకం చేసినట్లు వచ్చిన ప్రకటనల నేపథ్యంలో ఇరు వర్గాల కాంగ్రెస్ నాయకుల మధ్య వివాదం నెలకొనడంతో సర్దు చెప్పారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత ఆకునూరు గ్రామ కాంగ్రెస్ నాయకుల సమక్షంలోనే మెజారిటీ సభ్యుల అభిప్రాయం ప్రకారమే నూతన కమిటీని ఎన్నిక చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు మండల అధ్యక్షుడికి, గ్రామ నాయకులకు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ కోసం ప్రతి కార్యకర్త కష్టపడి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# దంతేపల్లి లో 16 సీసీ కెమెరాల ఏర్పాటు గ్రామ భద్రతకు పెద్దపీట..

- నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు సీసీ కెమెరాలతో నిరంతర నిఘా: సర్పంచ్ బాల్ రాజు



**రామాయంపేట,అక్టోబర్ 14 (జనంసాక్షి):** రామాయంపేట మండలంలోని దంతేపల్లి గ్రామంలో ప్రజల భద్రతను బలోపేతం చేయడంతో పాటు నేరాలను అరికట్టే లక్ష్యంతో నూతనంగా 16 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ మస్కూరి బాలరాజు తెలిపారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లు, ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కెమెరాల ద్వారా నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు.సీసీ కెమెరాల వల్ల దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, ఇతర అవాంఛనీయ ఘటనలను గుర్తించడంతో పాటు, ఏదైనా సంఘటన జరిగినప్పుడు నిందితులను గుర్తించేందుకు ఆధారాలు లభించే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండటంతో పాటు గ్రామ భద్రతకు సహకరించాలని కోరారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల రక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్యామ్‌రాజ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన



**ధన్వాడ, అక్టోబర్ 14 (జనంసాక్షి):** ధన్వాడ మండల ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోవర్ధన్ గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మాకం సురేందర్, జిల్లా నాయకుడు శ్రీరామ్, బీజేపీ మండల అధ్యక్షుడు శివరాజ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు కృష్ణ, బీజేవైఎం నాయకులు చక్రి వింజమూరి, కురుమూర్తి, రాఘవేందర్, జగదీష్, కథలప్ప, ఆటో డ్రైవర్లు కొండయ్య, నాగయ్య, అశోక్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మిన్పూర్‌లో ఇల్లు దగ్ధం...

**పాపన్నపేట, అక్టోబర్ 14 (జనంసాక్షి):** రాత్రివేళ ఓ ఇల్లు దగ్దమైన సంఘటన మిన్పూర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం .. గ్రామానికి చెందిన మహమ్మద్ సూఫీ హుస్సేన్ దసరా సెలవులు ఉండడంతో భార్య,ఇద్దరు పిల్లలను తీసుకొని హైదరాబాదు లోని బంధువుల ఇంటికి వెళ్లారు. రోజు మాదిరి గానే తల్లిదండ్రులు ఇంట్లోనే నిద్రిస్తున్నారు. రాత్రి ఒక్కసారిగా ఇంట్లో మంటలు చెలరేగి ఫర్నిచర్,బట్టలు,ఇతర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. తల్లిదండ్రులు తేరుకొని బయటకు రావడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు బిందెలు,బకెట్లతో నీటిని తీసుకువచ్చి మంటలను అదుపు చేశారు. ఫర్నిచర్,బట్టలు,వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. రెవెన్యూ సిబ్బంది ఘటనకు సంబంధించి వివరాలు సేకరించారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు.

# మెరుగైన పనితీరుతో శాఖకు మంచి పేరు తీసుకురావాలి: మంత్రి సీతక్క

**మంత్రిని కలిసిన జిల్లా సీఈవోలు, డిప్యూటీ సీఈవోల అసోసియేషన్ నూతన కార్యవర్గం**

**హైదరాబాద్, అక్టోబర్ 14 (జనంసాక్షి):** ప్రజాభవన్‌లో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్కను జిల్లా సీఈవోలు, డిప్యూటీ సీఈవోల అసోసియేషన్ నూతన కార్యవర్గం బుధవారం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్కను అసోసియేషన్ ప్రతినిధులు శాలువాతో సత్కరించి తమ కృతజ్ఞతలు తెలిపారు.
ఈ భేటీలో టీజీవో అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావుతో పాటు అసోసియేషన్ అధ్యక్షుడు ప్రేమ్ కరణ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ నర్సింహాలు, ట్రెజరర్ నవీన్, వైస్ ప్రెసిడెంట్లు ప్రవీణ్, సబిత, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకయ్య తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సీఈవోలు డిప్యూటీ సీఈవోలు డి ఆర్ డి ఓ అధికారులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, మెరుగైన పనితీరుతో శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు కీలకపాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ పరిస్థితులు, వాటి వల్ల తలెత్తే సవాళ్లను ఎదుర్కొనేందుకు అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని మంత్రి సూచించారు. పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన చర్యలు చేపడుతూ, క్షేత్రస్థాయిలో సమన్వయంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అధికారులు చొరవ చూపాలని, ప్రజలకు



ప్రయోజనం చేకూర్చేలా కష్టపడి పనిచేయాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు. సమర్థవంతమైన పనితీరు, అంకితభావం, సమన్వయంతోనే శాఖ లక్ష్యాలను సాధించగలమని పేర్కొన్నారు. మంత్రి సీతక్కను కలిసిన సందర్భంగా అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. శాఖ అభివృద్ధికి, ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతమైన అమలుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్రపై పౌరాణిక నాటక ప్రదర్శన

- నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ
- అట్టహాసంగా ప్రారంభమైన రెండు రోజుల నాటక ఉత్సవం
- పెద్ద ఎత్తున హాజరైై తిలకించిన గ్రామస్తులు





**నంగునూరు, అక్టోబర్ 14 (జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి జీవిత చరిత్ర ఆధారంగా గ్రామస్తులు నాట్యమండలిగా ఏర్పడి ఏర్పాటు చేసిన పౌరాణిక నాటక ప్రదర్శన అత్యంత వైభవంగా ప్రారంభమైంది. నాటకంలో భాగంగా బుధవారం మొదటి భాగం ప్రదర్శన విజయవంతంగా ప్రారంభమైంది.
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు. వీరబ్రహ్మంగారి నాట్యమండలి కమిటీ సభ్యులు మాట్లాడుతూ... గ్రామంలో భక్తిభావాన్ని పెంపొందించడానికి, భవిష్యత్తు తరాలకు మహాత్ముల చరిత్రను, భక్తి తత్వాన్ని అందించాలనే ఉద్దేశంతోనే ఈ నాటక ప్రదర్శనను రెండు భాగాలుగా (బుధ, గురువారాల్లో) ప్రదర్శించేందుకు సిద్ధం చేసినట్లు తెలిపారు. నాటకంలో గ్రామ నటులు తమ అద్భుతమైన అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారన్నారు.
ఈ పౌరాణిక నాటక ప్రదర్శనను తిలకించేందుకు తిమ్మాయిపల్లి గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉత్సాహభరితమైన ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన ఈ ప్రదర్శనకు విశేష స్పందన లభించిందని, గురువారం రోజున నాటకం రెండవ భాగం ప్రదర్శించబడుతుందని నిర్వాహకులు వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో నాట్యమండలి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నటులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే పేదల ఇంటి కల సాకారం

- నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి

**శివ్వంపేట, అక్టోబర్ 14 (జనంసాక్షి):** కాంగ్రెస్ పాలనలోనే గ్రామాల్లో నిజమైన అభివృద్ధి జరుగుతోందని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బిజిలిపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తికావడంతో బుధవారం ఆయన ప్రారంభించారు.
**ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ..** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పేదల సొంతింటి కల సాకారమవుతోందని అన్నారు. అనంతరం లబ్ధిదారుల దంపతులకు నూతన వస్త్రాలు అందించి ఆశీర్వదించారు. లబ్ధిదారులు రాజిరెడ్డితో పాటు నాయకులను



శాలువాలతో సన్మానించి, సత్యనారాయణ స్వామి వ్రత తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి, వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొన్నారు.

# సరస్ మేళలో గండీడ్ మండల మహిళ ప్రతినిధుల హవా

**గండీడ్,అక్టోబర్ 14 (జనంసాక్షి):** మహిళా శక్తికి సరస్ మేళ వేదికగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు కేవలం కుటుంబ బాధ్యతలకే పరిమితం కాకుండా,గండీడ్ మహిళా సాధికారతకు ప్రతీకగా నిలుస్తున్న సరస్ మేళలో గండీడ్ మండల ప్రతినిధులు పాల్గొని తమ భాగస్వామ్యాన్ని. హైదరాబాదు లోని ట్యాంక్ బండ ప్రాంతంలో నిర్వహించిన ప్రదర్శనలు భాగంగా గండీడ్ మండల అధ్యక్షురాలు కమలమ్మ, ప్రధాన కార్యదర్శి నవనీత, కోశాధికారి ఏమూక కల్పన, పాల్గొనడం విశేషంగా నిలిచింది. గ్రామీణ మహిళా అభివృద్ధికి స్వయం ఉపాధి మహిళా సంఘాల బలోపేతం లక్ష్యంగా నిర్వహించే స్వయంగా ఉపాధి అవకాశాలను సృష్టించుకునేలా ప్రోత్సహించడంలో సరస్ మేళాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. హైదరాబాద్ వంటి మహానగరంలో నిర్వహించిన ఈప్రదర్శనలో వివిధ ప్రాంతాల మహిళా సంఘాల కార్యకలాపాలు తెలుసుకోవడానికి వారి అనుభవాలను పంచుకోవడానికి మహిళా సంఘాల ఉపయోగపడే అంశాలను పరిశీలించడానికి అవకాశం లభించింది. సరస్ మేల వంటి ప్రదర్శనలు మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకువారి ఉత్పత్తులకు గుర్తింపు తీసుకురావడానికి కొత్త అవకాశాలను పరి



చయం చేయడానికి ఉపయోగపడతాయి. గండేడ్ మండల ప్రతినిధులు మహిళా సంఘాల బలోపేతానికి మరింత కృషి అవసరం. ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని ప్రతినిధులు ఆకాంక్షిస్తున్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుంది

- బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

**ఉర్కొండ, అక్టోబర్ 14, (జనంసాక్షి);** దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి (ఎం జె ఆర్) అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో బుధవారం ఆయన పాల్గొన్నారు. అమ్మ



వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నవరాత్రి ఉత్సవాలు భక్తి భావాన్ని పెంపొందిస్తాయని, అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, సందీప్ కుమార్, మల్లేశ్, కొమ్ము శీను, అర్చకులు మహేష్ గ్రామ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిరసన తెలిపిన ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి: బీజేపీ డిమాండ్

**నారాయణపేట, అక్టోబర్ 14 (జనంసాక్షి):** ఎన్నికల కమిషన్‌కు, భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిరసన తెలిపిన ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నారాయణపేట నగర శాఖ



ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి పి. శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి పద్దే దత్తు, నక్క సత్యనారాయణ, హన్మంతరావు మాట్లాడుతూ.. ఈ నెల 10న అంబేద్కర్ చౌరస్తాలో కొందరు ఉపాధ్యాయులు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని, 2024తో పాటు ఆ తర్వాత జరిగిన ఎన్నికలను రద్దు చేయాలని, ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్లు ఉపయోగించాలని నిరసన తెలిపారని పేర్కొన్నారు.
మాక్ పోలింగ్ నిర్వహించి ఈవీఎంల పనితీరును ధ్రువీకరించిన ఉపాధ్యాయులే నిరసన తెలపడం సరికాదని వారు అభిప్రాయపడ్డారు. మక్తల్ మండలంలో గతంలో ఓ ఉపాధ్యాయుడు విద్యార్థులతో మంత్రులు రాజీనామా చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శింపజేసినా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత ఉపాధ్యాయులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సద్దలోనిపల్లిలో స్మశానవాటిక ప్రారంభం

**మల్దకల్, అక్టోబర్ 14 (జనంసాక్షి):** మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో బుధవారంస్మశాన వాటిక ప్రారంభించారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం,గ్రామంలో ఇండ్ల మధ్యలో ఉన్న స్మశాన వాటిక స్థలానికి బదులుగా కొత్త స్థలం కొని గ్రామానికి ఇవ్వాలని గ్రామ ప్రజల కోరిక మేరకు,స్మశాన వాటిక




ప్రారంభోత్సవంలో సర్పంచ్ బెల్లంనర్సింహులు మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధి కి సూచికగా అభివృద్ధి చేస్తానని తెలిపారు.గ్రామానికి ఏ సమస్య వచ్చినా,డ్రైనేజీలు విద్యు త్,స్మశాన వాటికతో పాటు ఇతర పనులు కూడా చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో మండల ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, గ్రామ సెక్రటరీ రేణుక, ఉపసర్పంచ్ నరసింహులు, మాజీ సర్పంచ్ అశోక్ చిన్న ఆంజనేయులు,మాజీ సర్పంచ్ రామకృష్ణ, నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి లావన్న హరిజన్ జనార్దన్, కుమ్మరి జయన్న,తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన నిరంజన్ రెడ్డి డిమాండ్

- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పంపులు ప్రారంభించిన ప్రభుత్వం
- నార్లాపూర్ నుంచి కల్వకుర్తికి నీటి అనుసంధానం చేయాలి: 6.5 టీఎంసీల నీరు నిండే వరకు పంపులు ఆపొద్దు

**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 14 (జనంసాక్షి):** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పంపులను ప్రారంభించాలని బీఆర్ఎస్ నేత, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొంతకాలంగా చేస్తున్న డిమాండ్ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పంపులను ప్రారంభించింది. అయితే పంపుల ప్రారంభంతో సరిపెట్టకుండా, రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



నార్లాపూర్ నుంచి కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి నీటిని అనుసంధానం చేయడం ద్వారా సాగునీటి సమస్యలను పరిష్కరించాలని నిరంజన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతంలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున రైతులకు నీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

పంపుల ప్రారంభంలో జాప్యం జరుగుతోందని పేర్కొంటూ, ప్రభుత్వం వెంటనే స్పందించాలని బీఆర్ఎస్ నాయకులు పలుమార్లు కోరారు. పంపులు ప్రారంభించకుంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి నార్లాపూర్‌ను ముట్టడిస్తామని నిరంజన్ రెడ్డి హెచ్చరించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డితో కలిసి నిరంజన్ రెడ్డి నార్లాపూర్ రిజర్వాయర్‌ను సందర్శించి, పంపులను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు సాగునీరు అందించే విషయంలో నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు. తాజాగా ప్రభుత్వం పంపులను ప్రారంభించడంతో ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది.

**6.5 టీఎంసీల నీరు నిండే వరకు పంపింగ్ కొనసాగించాలి...**

నార్లాపూర్ రిజర్వాయర్‌లో 6.5 టీఎంసీల నీరు నిండే వరకు పంపులను ఆపకుండా కొనసాగించాలని నిరంజన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేవలం పంపులు ప్రారంభించడం కాకుండా, రిజర్వాయర్‌లో తగినంత నీటిని నిల్వ చేయాలని పేర్కొన్నారు.

దీనివల్ల సాగునీటి అవసరాల ప్రణాళికకు తోడ్పాటు లభిస్తుందని తెలిపారు.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ, కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి నీటి అనుసంధానంపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. పంపుల నిర్వహణ, నీటి నిల్వ, సాగునీటి సరఫరాపై ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకొని రైతులకు ప్రయోజనం కల్పించాలని నిరంజన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఐశ్వర్య మృతికి కారణమైన ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలి




**మహబూబ్‌నగర్ ప్రతినిధి, అక్టోబర్ 14 (జనంసాక్షి):** జూనియర్ అడ్వకేట్ ఐశ్వర్య మృతికి కారణమైన మెడికవర్ ఆసుపత్రిపై కఠిన చర్యలు తీసుకోవాలని పాలమూరు యూనివర్సిటీ లా స్టూడెంట్ ఫోరం డిమాండ్ చేసింది. బుధవారం లా కళాశాల నుంచి యూనివర్సిటీ ప్రధాన గేటు వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఐశ్వర్య మృతికి బాధ్యులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోరం ప్రతినిధులు వెంకటేష్, శివ, విజయ్, ప్రశాంత్, శివారెడ్డి, న్యాయ విద్యార్థులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

### అధ్యక్షుడిగా యాదవ రెడ్డి, కార్యదర్శిగా వెంకటేష్ ఎన్నిక





**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 14 (జనంసాక్షి):** సంగారెడ్డి పట్టణ టీఎన్జీవోస్ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జేఏసీ చైర్మన్ మహమ్మద్ జావిద్ అలీ, టీఎన్జీవోస్ కార్యదర్శి వేల్పూరు రవి అధ్యక్షతన జరిగిన ఎన్నికల కార్యక్రమానికి అసోసియేట్ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

నూతన అధ్యక్షుడిగా యాదవ రెడ్డి, కార్యదర్శిగా వెంకటేష్, అసోసియేట్ అధ్యక్షుడిగా రమేష్, కోశాధికారిగా హైమద్ ఖాన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా రాజు, సుజాత, నాగమణి, ప్రదీప్, సంయుక్త కార్యదర్శులుగా గోపాల్, పర్వీన్ బేగం, అజాం, వ్యవస్థాపక కార్యదర్శిగా శ్రావణి ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, సంక్షేమం, ఐక్యత బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కసిని శ్రీకాంత్, కోశాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మెడికల్ షాపుల్లో పోలీసుల తనిఖీలు



**నారాయణపేట, అక్టోబర్ 14(జనంసాక్షి):** నారాయణపేట పట్టణంలో మాదకద్రవ్యాల అక్రమ వినియోగం, నిషేధిత ఔషధాల దుర్వినియోగాన్ని అరికట్టడంతో పాటు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా చర్యలు చేపట్టడంలో భాగంగా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ వినయ్, నారాయణపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యం లో పట్టణంలోని వివిధ మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. ఎన్‌డీపీఎస్ చట్టం అమలులో భాగంగా నిర్వహించిన ఈ తనిఖీల్లో మెడికల్ షాపుల్లో ఔషధాల విక్రయ విధానం, నిబంధన ల అమలు, వైద్యుల ప్రిస్క్రి ప్షన్ ఆధారంగా మందుల విక్రయాలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ముఖ్యంగా మత్తు కలిగించే స్వభావం ఉన్న ఔషధాలు, నిబంధనల ప్రకారం మాత్ర మే విక్రయించాల్సిన మందుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సంబంధిత మెడికల్ షాపు ల నిర్వాహకులకు సూచించారు. ఔషధాల విక్రయాల కు సంబంధించిన నిబంధన లను తప్పనిసరిగా పాటించాలని, అనుమతు లు, సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాల ని, నిబంధనలకు విరుద్ధంగా మందులను విక్రయించ రాదని సూచించారు. మత్తు పదార్థాల దుర్వినియో గానికి అవకాశం కల్పించే విధంగా ఎవరైనా వ్యవహ రిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందనిహెచ్చరించారు.

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడ టంతో పాటు యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. మెడికల్ షాపుల నిర్వాహ కులు పోలీస్, ఔషధ నియంత్రణ శాఖ అధికారు లకు సహకరిస్తూ, చట్టపర మైన నిబంధనలను కచ్చి తంగా పాటించాలని సూచించారు. ఈ తనిఖీల కార్యక్రమంలో నారాయ ణపేట పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ-2 గాయత్రితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి వైభవానికి బతుకమ్మ ప్రతీక!

### ఐడీఓసీ ప్రాంగణంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**వనపర్తి, అక్టోబర్ 14 (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, మహిళల ఐక్యతకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖిమ్యా నాయక్ అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా ఐడీఓసీ ప్రాంగణంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఈ సందర్భంగా ఖిమ్యా నాయక్ మాట్లాడుతూ..** ప్రకృతిని ఆరాధిస్తూ, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బతుకమ్మ పండుగ మహిళల్లో ఆనందోత్సాహాలను నింపడంతో పాటు కుటుంబాలు, సమాజం మధ్య స్నేహభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తుందని తెలిపారు. ప్రకృతితో మమేకమై పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను చాటిచెప్పే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి వైభవాన్ని ప్రతిబింబించే ఇలాంటి పండుగలను ప్రభుత్వ శాఖల సిబ్బంది సమష్టిగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

అనంతరం వైద్య ఆరోగ్య శాఖ మహిళా సిబ్బంది సంప్రదాయబద్ధంగా రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ చేరి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు. సంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్న మహిళల సందడితో ఐడీఓసీ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) భాస్కర్ నాయక్, జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్-2026 ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి

- 15, 16 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 13 (జనంసాక్షి):** ఎస్.ఐ.ఆర్-2026లో భాగంగా ఓటర్లకు నోటీసుల పంపిణీ, విచారణల ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ), 75-జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి జె.ఎల్.బి. హరిప్రియ అధికారులను ఆదేశించారు. బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రక్రియ పురోగతిని సమీక్షించారు.

**98.57 శాతం నోటీసుల పంపిణీ పూర్తి...**

అక్టోబర్ 14 నాటికి 98.57 శాతం నోటీసుల పంపిణీ, 91.23 శాతం విచారణలు పూర్తయ్యాయని అధికారులు వివరించారు. మిగిలిన విచారణలను కూడా గడువులోగా పూర్తి చేయాలని హరిప్రియ సూచించారు.

**15, 16 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు...**

ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులు, ఇప్పటివరకు ఓటరుగా నమోదు కానివారు, తొలిసారిగా ఓటు హక్కు పొందనున్న యువత కోసం అక్టోబర్ 15, 16 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నారు. అర్హులు తమ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. శిబిరాల్లో బూత్‌స్థాయి అధికారులు అందుబాటులో ఉండాలని, రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు కూడా పాల్గొని కొత్త ఓటర్ల నమోదుకు సహకరించాలని కోరారు. ఒకే ఇంటిలో 15 లేదా అంతకంటే ఎక్కువ మంది ఓటర్లు నమోదై ఉన్న కుటుంబాల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఓటర్ల వివరాల్లో వ్యత్యాసాలుంటే సరిచేయాలని అధికారులకు సూచించారు. ఏఈఆర్ఓ లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. నోటీసుల పంపిణీ, విచారణల్లో ఎదురయ్యే సమస్యలను త్వరగా పరిష్కరించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని, అర్హులైన ఓటర్లు విచారణలకు హాజరయ్యేలా, కొత్త ఓటర్లు నమోదు చేసుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని హరిప్రియ విజ్ఞప్తి చేశారు. అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఎస్.ఐ.ఆర్--2026 ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా పూర్తి చేయాలని ఆమె పేర్కొన్నారు. సమావేశంలో సంబంధిత మండలాల తహసీల్దార్లు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు, జడ్చర్ల మున్సిపల్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులు పకడ్బంధిగా చేపట్టాలి

• జకినాలపల్లి సర్పంచ్ కదిరే శేఖర్ యాదవ్



**ఉర్కొండ, అక్టోబర్ 14 (జనంసాక్షి):** గ్రామంలో ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులు చేపట్టాలని జకినాలపల్లి సర్పంచ్ కదిరే శేఖర్ యాదవ్ అన్నారు. మండలంలోని జకినాలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అమ్మపల్లి తండాలో చేపట్టిన పారిశుద్ధ్య పనులను బుధవారం ఆయన పర్యవేక్షించారు. తండాలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా చూడాలని, మురుగు కాలువలను శుభ్రం చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. గ్రామస్తులు కూడా పారిశుద్ధ్య నిర్వహణలో సహకరించాలని కోరారు. మిషన్ భగీరథ నీరు ప్రతి సరిగా సరఫరా జరుగుతుందని తండా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తండాలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తండావాసులకు హామీ ఇచ్చారు. తండావాసులు సిసి రోడ్లు కావాలని అడిగిన వెంటనే ఎక్కడ అవసరమున్న గ్రామంతో పాటు అండర్ డ్రైనేజీ సిసి రోడ్లు అవసరం ఉన్న ముచ్చట తప్పకుండా ఇస్తానని గ్రామ అభివృద్ధి తన దయమని సర్పంచ్ శేఖర్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజశేఖర్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాత్యాయనే దేవిగా వాసవి మాత



**మల్దకల, అక్టోబర్ 14(జనంసాక్షి):** మండల కేంద్రంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారందసరా నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారిని రోజుకో అలంకారంలో పూజలు నిర్వహిస్తూ భక్తిని చాటుకున్నారు.నవరాత్రి ఉత్సవాలలో నాలుగవ రోజు హోమం చైతన్య నిర్వహించగా రవిఆచారి, ప్రద్యుమ్నలు అమ్మవారి అలంకార సేవ కార్యక్రమాలను నిర్వహించారు.వాసవి మాతను శ్రీ కాత్యాయనీ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా పూజలు నిర్వహించిన దాతలు గణేకల్ రామకృష్ణ మల్దకల్, ఇల్లూరి నాగరాజు మద్దెల బండ, మానసాని అశోక్ సద్దలోనిపల్లి, చవ్వా వేణుగోపాల్ శెట్టి ధరూర్, ఆళ్లగడ్డ వెంకటేష్ ఉలిగేపల్లి,కొత్త రాఘవేంద్ర శెట్టి కుర్తి రావలచెరువు లు నిర్వహించగా వారికి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దళితుల పట్ల దురుసు ప్రవర్తనపై కేసు నమోదు

• విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి బ్యూరో, అక్టోబర్14 (జనంసాక్షి):** పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలోకి వెళ్లి వచ్చిన దళిత యువకుడు సుధీర్ పట్ల కొందరు వ్యక్తులు దురుసుగా ప్రవర్తించడంపై వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదైనట్లు, సమగ్ర దర్యాప్తు జరిపి తప్పు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని కోరినట్లు ఆయన తెలిపారు.

బుధవారం టీవీ9కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎమ్మెల్యే మేఘారెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు. వనపర్తి నియోజకవర్గంతో పాటు తన సొంత గ్రామమైన మంగంపల్లిలోనూ ప్రజలందరూ కలిసిమెలిసి ఉంటారని ఆయన పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ఈ ఘటనను రాజకీయంగా మలిచేందుకు ప్రయత్నిస్తున్నారని అభిప్రాయపడ్డారు.

గత ప్రభుత్వ హయాంలోని రాజకీయ నాయకులు దళితుల ఇళ్లలో భోజనం చేసిన సందర్భాలు లేవని పేర్కొన్న ఎమ్మెల్యే, తాను పలుమార్లు దళితుల ఇళ్లలో భోజనం చేశానని తెలిపారు. దళితులతో తాము ఎంతో ఆత్మీయంగా ఉంటామని, వారిని తమ కుటుంబ సభ్యులుగా భావిస్తామని చెప్పారు.తన సొంత గ్రామమైన మంగంపల్లికి చెందిన సుధీర్, ఆయన కుటుంబ సభ్యులతోనూ తమకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఎమ్మెల్యే మేఘారెడ్డి స్పష్టం చేశారు. గ్రామంలో అందరూ ఎలాంటి భేదభావాలు లేకుండా అన్నదమ్ముల్లా, కుటుంబ సభ్యుల్లా కలిసి ఉండాలని ఆకాంక్షించారు.

# మహిళ సమాఖ్య భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్దకల్, అక్టోబర్ 14 (జనంసాక్షి):** మండల పరిధిలో అమరవాయి గ్రామంలో బుధవారం నూతన మహిళా సమైక్య భవనం,గ్రామ విధిదీపాలను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. నేతోనిపల్లి గ్రామంలో నూతన జిపి బిల్డింగ్ మహిళా సమైక్య భవనం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే చేతులు మీదుగా మహిళలకు 9 లక్షల రూపాయల చెక్కును అందజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీటవేస్తూ మహిళలకు మహిళ సమైక్య ఏర్పాటు చేసుకొని మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్క మహిళ మహిళా సమైక్యాలు సభ్యురాలుగా ఉండాలి. మహిళాలు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం వడ్డీ లేకుండా మహిళలకు రుణాలను అందించడం జరుగుతుందని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని మొట్టమొదటి మల్దకల్ మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో మహిళా సమైక్య భవనం ప్రారంభం సంతోషకరమైన తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ తూమ్ కృష్ణారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి,మాజీ ఎంపీపీ రాజారెడ్డి,మాజీ జడ్పీటిసి ప్రభాకర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ వీరన్న,మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి,నాయకులు విక్రంసింహారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రమేష్ రెడ్డి,ప్రతాప్, సురేందర్ రెడ్డి,రంజిత్, మైలగడ్డ చంద్రశేఖర్, నారాయణరెడ్డి, తిమ్మారెడ్డి, ఏపీఎం భీమసేను, సీసీ భాష తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ

• పేదల సంక్షేమం, దేశ భద్రతకే నిరంతర తపస్సు
• బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భండారి శాంతి కుమార్



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 14 (జనంసాక్షి):** ప్రజా జీవితంలో రాజ్యాంగబద్ధమైన ప్రజాప్రతినిధిగా ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల సేవా ప్రయాణాన్ని పూర్తి చేసుకోవడం విశేషమని బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భండారి శాంతి కుమార్ పేర్కొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా సుపరిపాలన అందించడం నుంచి దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వహించడం వరకు ఆయన ప్రయాణం స్ఫూర్తి దాయకమని కొనియాడారు.

**పేదల సంక్షేమానికి ప్రాధాన్యం...**

పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మోదీ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని శాంతి కుమార్ తెలిపారు. కోట్లాది మంది నిరుపేదలకు ఉచిత రేషన్ బియ్యం అందించడం, జనధన్ ఖాతాల ద్వారా సంక్షేమ పథకాల నిధులను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం ద్వారా పారదర్శక పాలనకు ప్రాధాన్యం ఇచ్చిందన్నారు.

**దేశ భద్రతకు సాహసోపేత నిర్ణయాలు...**

1992లో శ్రీనగర్‌లోని లాల్‌చౌక్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన సందర్భం నుంచి ఆర్టికల్ 370 రద్దు వరకు మోదీ తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రయోజనాలకు సంబంధించినవని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడంలో కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందన్నారు.

**కరోనా సమయంలో సేవలు...**

కరోనా మహమ్మారి సమయంలో స్వదేశీ వ్యాక్సిన్ల తయారీకి ప్రోత్సాహం అందించడంతో పాటు, దేశ ప్రజలకు టీకాలు అందించడంలో కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఇతర దేశాలకు కూడా వ్యాక్సిన్లు అందించి అంతర్జాతీయ సహకారాన్ని చాటిందన్నారు. ఇటీవల జరిగిన ఉపఎన్నికల్లో బీజేపీ, ఎన్డీఏ అభ్యర్థులకు ప్రజల మద్దతు లభించిందని శాంతి కుమార్ పేర్కొన్నారు. దేశభక్తి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మోదీ నాయకత్వంలో భారత్ మరింత అభివృద్ధి సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పడకుల బాలరాజు, సుదర్శన్ రెడ్డి, నంబి రాజు, అంజయ్య, ఎగ్గని నరసింహులు, సాగర్, కొండ బుచ్చారెడ్డి, వీరబ్రహ్మచారి, కొకుంట్ల అంజనేయులు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజస్తంభం ప్రతిష్టాపన



**జడ్చర్ల, అక్టోబర్ 14 (జనంసాక్షి):** జడ్చర్ల పట్టణం 9వ వార్డు శంకరాయపల్లి తాండాలో ఉన్న శ్రీ తుల్జా భవాని దేవాలయంలో బుధవారం ధ్వజస్తంభ ప్రతిష్టాపన మరియు పూజ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. వేడుకలో మాజీ కౌన్సిలర్ చైతన్య చౌహాన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ధ్వజస్తంభ ప్రతిష్టాపన మరియు అన్నదాన కార్యక్రమాన్ని ఆంగోత్ మధు నాయక్ కుటుంబీకులు స్వచ్ఛందంగా నిర్వహించడంతో మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా చేపట్టిన ఆంగోత్ మధు నాయక్ కుటుంబానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గోపాల్ నాయక్, కిషన్ నాయక్, పాండు నాయక్, మన్యం నాయక్, మహేష్ నాయక్, బిచ్యా నాయక్, దినేష్, సురేష్ నాయక్, విజయ్ నాయక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరసన తెలిపిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి: ఏబీవీపీ



**నారాయణపేట, అక్టోబర్ 14 (జనంసాక్షి):** ఎన్నికల కమిషన్‌కు, రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిరసన తెలిపిన ప్రభుత్వ ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నారాయణపేట నగర శాఖ ఆధ్వర్యంలో డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

జిల్లా కన్వీనర్ మన్నె సతీష్ మాట్లాడుతూ, ఈ నెల 10న అంబేద్కర్ చౌరస్తాలో కొందరు ఉపాధ్యాయులు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని, ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ పేపర్లు వినియోగించాలని నిరసన తెలిపారని పేర్కొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు ఇలాంటి నిరసనలు చేపట్టడం సరికాదన్నారు. సంబంధిత ఉపాధ్యాయులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ, నగర కార్యదర్శి అరుణ్, నరేష్, ఇంతియాజ్, తరుణ్ నామాజీ, రోహిత్, సందీప్, రవి, మురళి, అశోక్, భానుప్రసాద్ పాల్గొన్నారు.

## పాము కాటుతో రైతుమృతి!

**మహమ్మదాబాద్, అక్టోబర్ 14 (జనంసాక్షి):** పొలంలో నీటిని పరిశీలిస్తుండగా నాగుపాము కాటుకు గురైన రైతు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం చిన్నాయపల్లిలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పొట్టిగుంట అంజలయ్య (52) పొలంలో నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తుండగా, గట్టు నుంచి నీరు బయటకు వెళ్తుండటంతో ఆపేందుకు ప్రయత్నించాడు.

ఈ క్రమంలో నాగుపాము కాటు వేయడంతో కుటుంబ సభ్యులు మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అక్కడ చికిత్స పొందుతూ అంజలయ్య మృతి చెందాడు. రైతు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# భూ రీసర్వే పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

- **రీసర్వే పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక**

**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 14(జనంసాక్షి):** జిల్లాలో చేపడుతున్న భూ రీసర్వే పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక రెవెన్యూ, సర్వే శాఖ అధికారులను ఆదేశించారు.మరికల్ మండలం వెంకటా పూర్ గ్రామంలో ప్రత్యేక సర్వే బృందాల ఆధ్వర్యం లో కొనసాగుతున్న భూ రీసర్వే పనులను బుధవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి,పనుల పురోగ తిని సమీక్షించారు. నూత నంగా ఏర్పాటు చేసిన, శిక్షణ పొందిన సర్వే బృం దాల సేవలను సమర్థ వంతంగా వినియోగించు కుంటూ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని తహ సీల్దార్, డిప్యూటీ తహసీ ల్దార్, మండల సర్వేయర్ లను ఆదేశించారు. రీసర్వే పనుల పురోగతిని జిల్లా యంత్రాంగం ప్రతిరోజూ పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రైతులతో మాట్లాడిన కలెక్టర్, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో భూ రీసర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరిం చారు. భూముల కొలత లను కచ్చితత్వంతో చేపట్టి, భూహద్దులను స్పష్టంగా నిర్ధారించేందుకు ఆధునిక రోవర్ సాంకేతిక పరిజ్ఞా నాన్ని వినియోగిస్తున్నట్లు తెలిపారు. రీసర్వే ద్వారా భూ సరిహద్దుల నిర్ధార ణతో పాటు రెవెన్యూ రికార్డుల నిర్వహణలో పారదర్శకత పెరుగుతుం దని, భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తకుండా నివారించేందుకు దోహ దపడుతుందని పేర్కొ న్నారు.వెంకటాపూర్ గ్రామంలో 640 ఎకరాల భూమి ఉంది అని అధి



కారులు కలెక్టర్‌కు వివరిం చారు. ఫౌండేషన్ ప్రకారం రీసర్వే నిర్వహించి, 108 మందికి ఫారం-11 జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఎక్లాస్పూర్ గ్రామంలో 24 మందికి సంబంధించి రీసర్వే ప్రక్రియ చేపట్టినట్లు వెల్లడించారు.సర్వే బృందా ల్లో పనిచేస్తున్న చైన్‌మెన్ల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకోగా, ప్రస్తుతం 24 మంది చైన్‌మెన్లు విధులు నిర్వహిస్తున్నట్లు అధికా రులు తెలిపారు. నిర్దేశిం చిన పనులన్నింటినీ రాబో యే 20 రోజుల్లోగా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.భూ రీసర్వే ప్రక్రి యను సజావుగా, పార దర్శకంగా పూర్తి చేసేందుకు రైతులు, గ్రామస్థులు సర్వే సిబ్బందికి అవసరమైన సహకారం అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏడీ వేణు గోపాల్ రెడ్డి, తహసీల్దార్ రామ్‌కోటి, రెవెన్యూ, సర్వే శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ 15, 16 తేదీల్లో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన పౌరులు, గతంలో ఓటరుగా నమోదు కానివారు, తొలిసారిగా ఓటు హక్కు పొందనున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలి...**

18 ఏళ్లు నిండిన అర్హులైన యువతతో పాటు ఓటరు జాబితాలో పేరు లేని అర్హులైన పౌరులు సంబంధిత పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఫారం-6 ద్వారా తమ పేర్ల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ప్రత్యేక శిబిరాల నిర్వహణ సమయంలో సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు అందుబాటులో ఉంటారని తెలిపారు.

ఓటరు నమోదు ప్రక్రియకు సంబంధించి అవసరమైన మార్గదర్శకాలు, సహాయాన్ని వారు అందిస్తారని పేర్కొన్నారు.

**ఓటరు నమోదుపై అవగాహన అవసరం:**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావడాన్ని బాధ్యతగా భావించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అర్హులైన పౌరులందరూ అక్టోబర్ 15, 16 తేదీల్లో నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ విజ్ఞప్తి చేశారు.

# పేదలు, బలహీన వర్గాల కోసం పోరాడిన మహనీయుడు పండుగ సాయన్న

చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, సర్దార్ పాపన్న, కొమురం భీమ్ వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని అన్ని వర్గాల ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

నవాబుపేట మండలం మెరుగోనిపల్లెలో జన్మించిన పండుగ సాయన్న తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయక మన్నారు. తెలంగాణలో తొలి కాంస్య విగ్రహాన్ని నవాబుపేటలో ఆవిష్కరించడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో విగ్రహాల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.

పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారని వెల్లడించారు. ఈ నెల 22న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించ నున్నట్లు ప్రకటించారు.

ముదిరాజ్ సామాజిక వర్గ అభివృద్ధికి విద్య కీలకమని, అన్ని వర్గాల ప్రజలు పరస్పర సహకారంతో ముం దుకు సాగాలని మంత్రి సూచించారు. ముదిరాజ్‌లను బీసీ-బీ నుంచి బీసీ-ఏలో చేర్చే అంశంపై, ఇతర వర్గాలకు నష్టం కలగకుండా తన వంతు కృషి చేస్తా నని హామీ ఇచ్చారు.

**జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ..** పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని, జడ్చర్ల, మిడ్జిల్, బాలానగర్ మండలాల్లోనూ పండుగ సాయన్న విగ్రహాలను



ఏర్పాటు చేస్తామని తెలిపారు.

కార్యక్రమంలో మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్, కలెక్టర్ కుష్బూ గుప్తా, మేయర్ జి. మమత, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# దుర్గామాతకు శారదా రెడ్డి ప్రత్యేక పూజలు

**వనపర్తి బ్యూరో, అక్టోబర్14 (జనంసాక్షి):** వనపర్తి పట్టణంలోని 28వ వార్డు వెంగళరావు కాలనీ పార్కులో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహం వద్ద బుధవారం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సతీమణి శారదా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అనంతరం ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శారదా రెడ్డి మాట్లాడుతూ, దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజల మధ్య స్నేహభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా 28వ వార్డు కౌన్సిలర్ కోట్ల శిరీష రవి, దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు శారదా రెడ్డిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాలనీకి చెందిన మహిళలు, యువకులు, దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుమలనాథ స్వామి ఆలయ పునః ప్రతిష్ట ఉత్సవాల్లో అభిమన్యు రెడ్డి దంపతులు

**రాజాపూర్ అక్టోబర్ 14(జనంసాక్షీ):** మండల పరిధిలోని చొక్కంపేట గ్రామంలో శ్రీ తిరుమలనాథ స్వామి (గుండు తిరుమలయ్య ) ఆలయ పున ప్రతిష్ట మహోత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా వేదపండితుల మంత్రోచ్చారణలతో ప్రారంభమయ్యాయి. మొదటిరోజు వేద పండితుల ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యా వచనం,పంచగవ్యం, మాతృక పూజ యాగశాల ప్రవేశం,కలశ స్థాపన, దేవత ఆహ్వాన పూజలు అత్యంత భక్తుశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలివేలు వెంకటేష్, చించోడు అభిమన్యు రెడ్డి, మల్లేష్ లక్ష్మణ్, శాంతయ్య, కృష్ణయ్య, సేవ్యానాయక్, మల్లేష్,నరసింహులు వివిధ గ్రామాల సర్పంచులు భక్తులు పాల్గొన్నారు.



## ఓటరు జాబితాలో పేరు లేదా?

# 15, 16 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు

జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈ నెల 15, 16 తేదీల్లో ఓటరు నమోదు కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటరు జాబితాలో చోటు కల్పించడం, అనర్హుల పేర్లను తొలగించడం లక్ష్యంగా ఈ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన పౌరులు, తొలిసారిగా ఓటరుగా నమోదు చేసుకోవాలనుకునే యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక శిబిరాల్లో సంబంధిత బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని, వారి ద్వారా ఫారం-6 సమర్పించి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకొని, పేరు లేకుంటే నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## అర్హత కలిగిన పతి ఒక్కరు

# ఓటును సద్వినియోగం చేసుకోవాలి

**బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి**

**వెల్దండ, అక్టోబర్ 14 (జనంసాక్షి):** మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరా బాద్ పరిధిలోని అర్హత కలిగిన పట్టభద్రులు (గ్రాడ్యుయేట్లు) అంద రూ కూడా బాధ్యతగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని వెల్దండ మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జంగిలి యాద గిరి పిలుపునిచ్చారు. రాబోయే మహ బూబ్నగర్ రంగారెడ్డి హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ఈరోజు వెల్దండ మండల తాహసిల్దార్ కార్తీక్ కుమార్ సార్ గారికి ఓటు నమోదు చేసుకున్న దరఖాస్తుల ఫారంను అంద జేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో విద్యావంతులైన యువత, ఉద్యోగుల పాత్ర కీలకమని అందుకు ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు గోరటి దశరథం పాల్గొన్నారు.



# అయిజ కాంగ్రెస్‌లో అసమ్మతి సెగ!

- **ఏడుగురు కౌన్సిలర్ల మూకుమ్మడి రాజీనామా ప్రకటన**
- **మంత్రి జూపల్లి, ఎంపీ మల్లు రవి తీరుపై అసంతృప్తి**



**అయిజ, అక్టోబర్ 14 (జనంసాక్షి):** అయిజ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి రాజకీయ ఎదురుదెబ్బ తగిలింది. పార్టీకి చెందిన ఏడుగురు కౌన్సిలర్లు తమ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ నాయకులకు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి మద్దతు పలుకుతున్నారనే అసంతృప్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు మంత్రి జూపల్లి కృష్ణారావుకు రాజీనామా లేఖలు పంపినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్ షావలి ఆచారి మాట్లాడుతూ.. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అవినీతి చోటుచేసుకుందని ఆరోపించారు. అవినీతి రహిత పాలన అందించాలనే ఆశయంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ఏడుగురు కౌన్సిలర్లను గెలిపించారని పేర్కొన్నారు. అయితే, ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా వ్యవహరించాల్సిన సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర నాయకులు బీఆర్ఎస్ నేతలకు మద్దతు పలకడం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు తాము ఏం సమాధానం చెప్పాలని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ నాయకుల వైఖరితో తీవ్ర మనస్తాపానికి గురైన ఏడుగురు కౌన్సిలర్లు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. రాజీనామా సమర్పించిన ఏడుగురు కౌన్సిలర్లు షేక్షవలి ఆచారి, మద్దిలేటి, సులోచనమ్మ, తెలుగు రాధమ్మ, యుగంధర్, సంతోషమ్మ, పర్వీన్ తుబుస్సుశీ.తమ అసంతృప్తిని పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లేందుకే రాజీనామా లేఖలు పంపించినట్లు స్పష్టం చేశారు.

## దుందుభి వాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత




తెలకపల్లి, అక్టోబర్ 14 (జనంసాక్షి): ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. బుధవారం స్థానిక ఎస్సై యం రమేష్ అందించిన వివరాల ప్రకారం ఉదయం దుందుభి వాగు నుంచి తెలకపల్లి వైపు ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ నంబర్ టీఎస్ 31 టిఏ 2407 ద్వారా ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో ట్రాక్టర్‌ను పట్టుకుని, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకునేందుకు కేసు నమోదు చేసి, జరిమానా విధించేందుకు ట్రాక్టర్‌ను తెలకపల్లి తహసీల్దార్‌కు అప్పగించారు. ఈ ట్రాక్టర్‌ను నడుపుతున్న సాయికుమార్ మండల పరిధిలోని నడిగడ్డ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేయడం చట్ట విరుద్ధమని, ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## పడమటి ఆంజనేయ స్వామి ఆలయంలో రాజగోపుర ప్రతిష్ఠాపన



సంయుక్తంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి, లలిత దంపతులు







మక్తల్, అక్టోబర్ 14 (జనంసాక్షి): మక్తల్ పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి ఆలయ నూతన రాజగోపుర నిర్మాణంలో భాగంగా గరుడ స్తంభం, గడప రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ప్రాణేశ్ చారి, వేద పండితులు రాఘవేంద్ర చారిల ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, లలిత దంపతులు పాల్గొన్నారు. ప్రతిష్ఠాపనకు ముందుగా, నవరత్నాలు, బంగారం, వెండి, రాగి వస్తువులను వెండి తట్టలో ఉంచుకుని తలపై ధరించి పూజా స్థలానికి చేర్చారు. అనంతరం గరుడ స్తంభ దిగువ భాగంలో వీటిని ఉంచి ప్రత్యేక పూజలు చేసి, ప్రాణ ప్రతిష్ఠ నిర్వహించారు. జై బజరంగబలి జై శ్రీరామ్ నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఆధ్యాత్మిక సంప్రదాయానికి, భక్తి భావానికి ప్రతీకగా నిలిచే పడమటి ఆంజనేయ స్వామి ఆలయాభివృద్ధిలో భాగస్వాములు కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గరుడ స్తంభం, గడప రాయి ప్రతిష్ఠాపనతో నూతన రాజగోపుర నిర్మాణంలో మరో కీలక ఘట్టం విజయవంతంగా పూర్తయిందని తెలిపారు. పట్టణంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ఆలయాల అభివృద్ధి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని మంత్రి పేర్కొన్నారు. పడమటి ఆంజనేయ స్వామి ఆలయానికి నూతన రాజగోపురం నిర్మించడం ద్వారా ఆలయ ప్రాశస్త్యం మరింత ఇనుమడించడమే కాకుండా, పట్టణ ఆధ్యాత్మిక గుర్తింపును బలోపేతం చేసే దిశగా ముందడుగు పడిందని ఆయన స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు భక్తులకు మెరుగైన ఆధ్యాత్మిక వాతావరణాన్ని అందించడంతో పాటు, మక్తల్ సాంస్కృతిక వైభవాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ ఛైర్ పర్సన్ వాకిటి మానస హన్మంతు, ఆలయ నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోండి!

- నవంబర్ 6లోగా దరఖాస్తు చేసుకోవాలి.. 15, 16 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు





వనపర్తి, అక్టోబర్ 14 (జనంసాక్షి): అర్హులైన పట్టభద్రులు మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం నవంబర్ 6లోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) టి. వినోద్ కుమార్ సూచించారు. అర్హులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బుధవారం కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న ఎస్ఐఆర్ నోటీసుల పరిష్కారాన్ని వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

**15, 16 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు...**

ఈ నెల 15, 16 తేదీల్లో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కొత్తగా పేరు నమోదు చేసుకునేందుకు ఫారం-6, పేరు తొలగింపునకు ఫారం-7, వివరాలు లేదా చిరునామా మార్పులకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ శిబిరాల్లో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు ఆన్‌లైన్ ద్వారా 8,651, ఆఫ్‌లైన్ ద్వారా 88 దరఖాస్తులు వచ్చాయని, మొత్తం 8,739 దరఖాస్తులు అందినట్లు వెల్లడించారు. వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం ఆమోదిస్తామని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఓటరు నమోదుకు విద్యార్హత ధ్రువపత్రాలపై గెజిటెడ్ అధికారి ధ్రువీకరణ తప్పనిసరని స్పష్టం చేశారు. దరఖాస్తుదారులు https://ceotelangana.nic.in/Mlc2026.html వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చన్నారు. నవంబర్ 25న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించి, అభ్యంతరాలు, క్లెయిమ్‌ల పరిష్కారం అనంతరం డిసెంబర్ 30న తుది జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం



కొత్తపల్లి, అక్టోబర్ 14 (జనంసాక్షి): కొత్తపల్లి మండలంలోని నంది గామ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్కింగ్ వేయడం జరిగింది కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. నందిగామ గ్రామ సర్పంచ్ శారద బాయ్ ఉప సర్పంచ్ ఎంపీటీవో కొండన్న పంచాయత్ సెక్రెటరీ వారి ఆధ్వర్యంలో కే బుజ్జి. రాములమ్మ. లక్ష్మి. కొప్పుల కవిత. కృష్ణవేణి. ఉప్పు సంగీత. ఉప్పు లలితమ్మ. పవర్ శారద మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి వాడు నెంబర్లు గ్రామ పెద్దలు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు

## ప్రజారోగ్య పరిరక్షణకు ఐక్యత ఫౌండేషన్ 'స్వచ్ఛ జలధార'

- కొట్ర తండాలో తాగునీటి నిల్వ ట్యాంకుల శుభ్రత




వెల్దండ, అక్టోబర్ 14 (జనంసాక్షి): వెల్దండ మండల పరిధిలోని కొట్ర తండాలో ప్రజలకు పరిశుభ్రమైన త్రాగునీటిని అందించడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన 'స్వచ్ఛ జలధార' కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు కొట్ర తండాలో త్రాగునీటి నిల్వ ట్యాంకులను శుభ్రపరిచారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం మూడో విడతలో భాగంగా ప్రత్యేక యంత్రాల సహాయంతో ట్యాంకుల్లో పేరుకుపోయిన మురికి, వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో తొలగించి పరిశుభ్రపరిచారు. జర్మన్ సాంకేతికతతో కూడిన యంత్రాలను ఉపయోగించి త్రాగునీటి నిల్వ ట్యాంకులను శుభ్రం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు త్రాగునీటి నాణ్యతను మెరుగుపరచడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో దశలవారీగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు తెలిపారు. పరిశుభ్రమైన త్రాగునీరు ఆరోగ్యవంతమైన సమాజం అనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ చేపడుతున్న ఈ కార్యక్రమం ప్రజారోగ్య పరిరక్షణకు దోహదపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొట్ర తండా కౌన్సిలర్ శ్రీరాములు, ఐక్యత ఫౌండేషన్ మున్సిపల్ ఇన్‌చార్జి శ్రీను నాయక్, ఫౌండేషన్ ప్రతినిధి సోమ్లా, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు స్థల పరిశీలన

- అనువైన భవనాలు, స్థలాల గుర్తింపు
- అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ బ్యూరో అక్టోబర్ 14 (జనంసాక్షి): మెదక్ జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసేందుకు అవసరమైన భవనాలు, స్థలాలను గుర్తించే ప్రక్రియలో భాగంగా అదనపు కలెక్టర్ నగేష్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. రాజు విద్యాశాఖ కోఆర్డినేటర్ రాజు బుధవారం మెదక్ పట్టణంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..మెదక్ పట్టణంలోని ధ్యాన్‌చంద్ సర్కిల్ సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలను అధికారులు సందర్శించి, కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు సంబంధించి అందుబాటులో ఉన్న భవనాలు, స్థలాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, జిల్లాలో విద్యా అవకాశాలను మరింత విస్తరించేందుకు కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కీలకంగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మెదక్ జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరు చేసే నేపథ్యంలో, పాఠశాల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను గుర్తించడం, అందుబాటులో ఉన్న మౌలిక వసతుల పై దృష్టి సారించారు. గుర్తించిన అంశాలు, స్థలాలకు సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పిస్తామన్నారు.కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు అవసరమైన స్థల గుర్తింపు, సంబంధిత వివరాల సేకరణలో భాగంగా ఈ పరిశీలన చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# పేదల సొంతింటి కల సాకారం...



- అర్హతే ప్రామాణికం.. రాజకీయాలకు తావులేదు: మంత్రి పొంగులేటి
- క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు.. మేడ్చల్‌లో 480 ప్లాట్ల కేటాయింపు
- వచ్చే బతుకమ్మ నాటికి తొలి విడత ఇళ్ల అందజేత లక్ష్యం







**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14 (జనంసాక్షి):** పేదలకు గౌరవప్రదమైన నివాసం కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇళ్ల కేటాయింపులో రాజకీయాలకు తావులేదని, అర్హతే ప్రామాణికమని స్పష్టం చేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ న్యాయం చేస్తామని పేర్కొన్నారు.

బుధవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పోచారంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డితో కలిసి ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.43.20 కోట్ల వ్యయంతో 480 ఫ్లాట్లు నిర్మించనున్నారు.

**ఉపాధికి దూరం కాకుండా ఇళ్లు...**

హైదరాబాద్‌లో ఉపాధి పొందుతున్న పేదలను దూర ప్రాంతాలకు తరలించకుండా, వారు నివసించే ప్రాంతాలకు సమీపంలోనే గౌరవప్రదమైన ఇళ్లు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు.

**క్యూర్ పరిధిలో లక్ష ఇళ్లు...**

క్యూర్ పరిధిలో తొలి విడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని, 23 నియోజకవర్గాల్లో టవర్ల నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. ఇప్పటికే ఆరు ప్రాంతాల్లో నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలో ఆన్‌లైన్ దరఖాస్తులను పరిశీలించి, సొంత ఇళ్లు ఉన్న వారిని గుర్తించి, అర్హతలను నిర్ధారించిన అనంతరం పారదర్శక బహిరంగ డ్రా ద్వారా 480 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని వివరించారు.

**ఒక్కో ఇంటికి రూ.5 లక్షల సాయం...**

రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 2.20 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని వెల్లడించారు.

ఇందిరమ్మ టవర్లలో ఫ్లాట్లు పొందిన వారికి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా పూర్తి హక్కులతో ఇళ్లు అందిస్తామని, భూమిలో వాటాను కూడా రిజిస్ట్రేషన్ పత్రాల్లో పొందుపరుస్తామని హామీ ఇచ్చారు. వచ్చే బతుకమ్మ పండుగ నాటికి తొలి విడత లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అందించడమే లక్ష్యమన్నారు.

గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి అర్హులకు అందిస్తామని తెలిపారు. కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఇప్పటికే సుమారు రూ.440 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల లబ్ధిదారులకు మంత్రులు చెక్కులు పంపిణీ చేశారు.



## గడువు ముగిసిన మందులు విక్రయిస్తే చర్యలు తప్పవు..

**ఫర్టిలైజర్ షాపు యజమానులకు ఏవో,నరేందర్ హెచ్చరిక**

**మహమ్మదాబాద్,అక్టోబర్ 14(జనంసాక్షి):** గడువు ముగిసిన వ్యవసాయ మందులను రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి ఏవో నరేందర్ హెచ్చరించారు.బుధవారం మహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల గేట్ సమీపంలో ఉన్న ఫర్టిలైజర్ షాపును ఆయన తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఎరువులు,వ్యవసాయ మందుల విక్రయాలపై షాపు యజమానులకు పలు సూచనలు చేశారు.గడువు ముగిసిన మందులను రైతులకు విక్రయించవద్దని స్పష్టం చేశారు.నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే సంబంధిత దుకాణ యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మినీ స్టేడియం నిర్మాణానికి స్థల పరిశీలన



**తూప్రాన్, సెప్టెంబర్ 14 (జనంసాక్షి):** తూప్రాన్‌లో మినీ స్టేడియం నిర్మాణానికి కేటాయించిన సర్వే నంబర్ 325లోని 4.20 ఎకరాల స్థలాన్ని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి రమేష్ గంగాల పరిశీలించారు. క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.

## శాంతినగర్ లో పట్టపగలే చోరీ



**వడ్డేపల్లి అక్టోబర్ 14 (జనంసాక్షి):** వడ్డేపల్లి మున్సిపాలిటీ లోని శాంతినగర్ లో పట్టపగలే దొంగలు రెచ్చిపోయారు పట్టణంలోని ఒక ఇంటిలో భారీగా బంగారం మరొక ఇంట్లో నగదు దొంగలించారు స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి పట్టణానికి చెందిన తోట మాధవరావు బుధవారం ఉదయం స్థానికంగా ఒక ఫంక్షన్కు వెళ్లగా గమనించిన దొంగలు ఇంటికి వేసిన తాళాన్ని పగలగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు బీరువాలో ఉన్న 33 తులాల బంగారం అరకేజీ వెండి 14 వేల రూపాయలు నగదును దోచుకెళ్లారు, రామచంద్ర నగర్ కాలనీలో కూడా ఒక ఇంటిలో చొరబడి పదివేల రూపాయలు పైగా నగదును దొంగలించినట్లు స్థానికులు తెలిపారు. కాగా సంఘటన స్థలాన్ని సిఐ శంకర్, ఎస్ఐ నాగ శేఖర్ రెడ్డిలు పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## స్త్రీనిధి రుణాల రికవరీ, క్రెడిట్ పంపిణీలో పురోగతి సాధించాలి

స్త్రీనిధి రుణాల రికవరీలో ప్రస్తుత పురోగతి సంతృప్తికరంగా ఉన్నప్పటికీ మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. తక్కువ రికవరీ ఉన్న సంఘాలు, ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణతో రికవరీ పెంచాలని సూచించారు. ప్రతి వారం మండలాల వారీగా పురోగతిని సమీక్షించాలని, ప్రతి నెల సీసీల పనితీరును అంచనా వేయాలని ఆదేశించారు. రాబోయే మూడు నెలల్లో సాధ్యమైనంత ఎక్కువ రుణ రికవరీ సాధించాలని పేర్కొన్నారు. స్త్రీనిధి క్రెడిట్ పంపిణీలో అక్టోబర్ నెల లక్ష్యాలతో పాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నెలవారీ, వార్షిక లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. దసరాలోపు రుణాల పంపిణీ, డేటా ఎంట్రీ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో వీఓ భవనాల నిర్మాణానికి మంజూరైన ప్రతిపాదనలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ఉపాధి హామీ నిధులతో చేపట్టే పనులను దసరా తర్వాత ప్రారంభించి గడువు లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. భూములను గుర్తించి గ్రామ పంచాయతీల తీర్మానాలతో ప్రతిపాదనలు పంపాలన్నారు. వచ్చే మార్చి నాటికి అన్ని గ్రామ పంచాయతీల్లో వీఓ భవనాలు అందుబాటులోకి వచ్చేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. గోడౌన్లు, భవనాలు, ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణాలను వేగవంతం చేసి, నెల రోజుల్లో మరోసారి పనితీరును సమీక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వెంకట్ రాములు, ఎల్‌డీఎం సురేష్ ఆత్రేయ, మున్సిపల్ కమిషనర్ శంకర్, స్త్రీనిధి సిబ్బంది, ఏపీఎంలు, సీసీలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారి దర్శనం

**వడ్డేపల్లి అక్టోబర్ 14 (జనంసాక్షి):** వడ్డేపల్లి... దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా బుధవారం అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా వాసవి మాత దర్శనమిచ్చారు శాంతినగర్ లోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా శ్రీ లలితా త్రిపుర సుందరి దేవికి మహిళలు భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చన త్రిశతి పుష్పార్చన, మంగళహారతి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## స్త్రీ శక్తికి ప్రతీక బతుకమ్మ...

**తెలంగాణ సంస్కృతి, మహిళల ఆత్మగౌరవం, ఐక్యతకు ప్రతిరూపం**



**చేవెళ్ల, అక్టోబర్ 14 (జనంసాక్షి):** బతుకమ్మ తెలంగాణ మహిళల ఆత్మగౌరవం, సృజనాత్మకత, సామూహిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని న్యాయవాది చొక్కంపేట రవీందర్ పేర్కొన్నారు. బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనమని వివరించారు.

'స్త్రీ శక్తికి ప్రతీక - బతుకమ్మ' అనే అంశంపై ఆయన మాట్లాడుతూ.. ఆశ్వయుజ మాసంలో తొమ్మిది రోజులపాటు మహిళలు తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి స్థానిక పూలతో బతుకమ్మలను అలంకరించి ఉత్సాహంగా వేడుకలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రకృతి, స్త్రీ, జీవితం మధ్య ఉన్న అనుబంధాన్ని ఈ పండుగ చాటి చెబుతుందన్నారు.

బతుకమ్మ తయారీ నుంచి పాటలు పాడటం, సామూహికంగా ఆటలు ఆడటం వరకు ప్రతి దశలో మహిళల సృజనాత్మకత ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. వయస్సు, ఆర్థిక స్థితి, సామాజిక భేదాలను పక్కనపెట్టి మహిళలు వలయంగా నిలబడి బతుకమ్మ ఆడటం సమానత్వం, సోదర భావం, ఐక్యతకు నిదర్శనమన్నారు. బతుకమ్మ పాటల్లో తెలంగాణ గ్రామీణ జీవితం, కుటుంబ బంధాలు, పుట్టింటి జ్ఞాపకాలు, మహిళల సంతోషాలు, బాధలు ప్రతిఫలిస్తాయని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బతుకమ్మ ప్రాంతీయ గుర్తింపు, ఆత్మగౌరవానికి ప్రతీకగా మరింత ప్రాధాన్యం పొందిందన్నారు.

ప్రకృతిని ఆరాధించే ఈ పండుగలో ప్లాస్టిక్, రసాయన పదార్థాలను తగ్గించి సహజ పూలను ఉపయోగించాలని సూచించారు. పూలు కలిసినప్పుడు అందమైన బతుకమ్మగా రూపుదిద్దుకున్నట్లే, మహిళలు ఐక్యంగా నిలిస్తే అపారమైన శక్తిగా మారుతారని రవీందర్ పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

## చెన్నపురావు పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో మంత్రి జూపల్లి



**పెద్ద కొత్తపల్లి, అక్టోబర్ 14 (జనంసాక్షి):**
పెద్దకొత్తపల్లి మండలం చెన్నపురావు పల్లి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించారు. నూతన గృహాల్లోకి అడుగుపెట్టిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి సౌకర్యం కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. సొంతింటి ద్వారా పేద కుటుంబాలకు భద్రత, భరోసా కల్పించడంతో పాటు వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు ఈ పథకం దోహదపడుతోందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. మహిళలు, రైతులు, పేద కుటుంబాల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# నాణ్యమైన దర్యాప్తుతో బాధితులకు సత్వర న్యాయం



- పెండింగ్, అదృశ్య కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ
- రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల నివారణపై దృష్టి
- ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి రివార్డులు, ప్రశంసాపత్రాలు
- జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 14 (జనంసాక్షి):**
ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు, అదృశ్యమైన వ్యక్తుల కేసులు, న్యాయస్థాన ఆదేశాల అమలు, రోడ్డు ప్రమాదాల నివారణ, మహిళల భద్రత, సైబర్ నేరాల నియంత్రణపై సమీక్షించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులు, అదృశ్యమైన వ్యక్తుల కేసులను ఛేదించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. తీవ్రమైన నేరాల్లో శాస్త్రీయ ఆధారాలను సేకరించి, నిందితులకు న్యాయస్థానంలో శిక్ష పడేలా సమర్థవంతమైన దర్యాప్తు చేపట్టాలని అన్నారు. దర్యాప్తులో సాంకేతిక, న్యాయపరమైన సందేహాలు తలెత్తితే దర్యాప్తు సహాయక కేంద్రం సేవలను వినియోగించుకోవాలని సూచించారు.




రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట వేగ నిరోధకాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ రహదారుల పరిసర గ్రామాల్లో ప్రజలకు రహదారి భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. మహిళల భద్రతకు ప్రాధాన్యమిస్తూ షీ టీమ్స్ అప్రమత్తంగా పనిచేయాలని, మహిళలపై వేధింపులను అరికట్టడంతోపాటు మహిళా చట్టాలపై అవగాహన పెంచాలని సూచించారు.

గ్రామాల్లో రౌడీషీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, అనుమానితుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. నేరాల ఛేదనలో కీలకమైన సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలను ప్రోత్సహించాలని, గ్రామాల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలతోపాటు ప్రార్థనా స్థలాలు, పరిశ్రమలు, వసతి గృహాలు, పెట్రోలు బంకుల వద్ద నిఘా కెమెరాలు ఏర్పాటు చేసేలా కృషి చేయాలన్నారు.

ఆర్థిక, అంతర్జాల నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజలను అప్రమత్తం చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

అనంతరం పోలీసు వాహనాల నిర్వహణను పరిశీలించిన ఎస్పీ, వాహనాలకు క్రమం తప్పకుండా మరమ్మతులు, నిర్వహణ పనులు చేపట్టి అత్యవసర సమయాల్లో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వాహనాల్లో అత్యవసర సామగ్రి అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించి నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. పోలీసు వాహనాలను పరిశుభ్రంగా ఉంచిన డ్రైవర్లను ప్రత్యేకంగా అభినందించి బహుమతులు ప్రకటించారు.

ఈ సమావేశంలో డీఎస్పీలు సత్యయ్య గౌడ్, వెంకట్ రెడ్డి, సైదా నాయక్, శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ నరేందర్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, జిల్లా ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు సురేష్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, డానియెల్, సబ్‌ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం టీఎంజేఎఫ్ పోరాటం ఆగదు

- హెల్త్ కార్డులు, రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి: బూర్గుల నాగేందర్ మాదిగ
- నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా వంగూరు జయశంకర్ ఏకగ్రీవ ఎన్నిక

**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 14 (జనంసాక్షి):**
జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, వృత్తిపరమైన భద్రత, సంక్షేమం కోసం తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం (టీఎంజేఎఫ్) నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్ మాదిగ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డులు మంజూరు చేయడంతో పాటు సమగ్ర జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని దేవకి ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర అధికార ప్రతినిధి పంగిడిచెరువు వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టుల పాత్ర ప్రజాస్వామ్యంలో కీలకమని పేర్కొన్నారు.

విధి నిర్వహణ సమయంలో జర్నలిస్టులు దాడులు, బెదిరింపులు, ఇతర వృత్తిపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకునేలా చట్టపరమైన రక్షణ కల్పించాలని కోరారు. జర్నలిస్టుల హక్కులు సాధించే వరకు టీఎంజేఎఫ్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**ప్రతి జర్నలిస్టుకూ హెల్త్ కార్డు అందించాలి...**

జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందేలా హెల్త్ కార్డులు మంజూరు చేయాలని నాగేందర్ మాదిగ కోరారు. ఆర్థిక



ఇబ్బందులతో నాణ్యమైన వైద్యానికి దూరం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా పారదర్శక విధానాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు.

**జిల్లా నూతన కమిటీ ఎన్నిక...**

సమావేశంలో టీఎంజేఎఫ్ నాగర్‌కర్నూల్ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వంగూరు జయశంకర్, ఉపాధ్యక్షులుగా సౌటా రాములు, ఎర్రవల్లి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా డి. రామస్వామి, కోశాధికారిగా కావలి పరశురాములు, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా గిద్ద విజయ్ కుమార్, సి. సుందర్ ఎన్నికయ్యారు.

నూతన కమిటీ జర్నలిస్టుల సమస్యలను గుర్తించి పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు సూచించారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుబ్బ నాగేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లె రాజన్న, జంగయ్య, భాస్కర్, సుధాకర్‌తో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.